కడకు రక్షణక లిగించి అందమును ఇనుమడింపజేయును
దర్బారు కాటుక
రిజిష్టర్డు
దర్బారు కాటుక, తిలకం
తయారు చేయువారు
రాంబీర్ & కంపెనీ, బొంబాయి-4.
ఏజెంట్సు శ్రీ వెంకటేశ్వర ఎజెన్సీస్, విజయవాడ-1. ఫోన్: 71462.

VISALAANDHRA Phone No. 75301 **** Regd. No. H/V. 4

విశాలాంధ్ర

203573

సంపుటి 26 సంచిక 287 | విజయవాడ 12—2—1977 శనివారం | 6 పేజీలు 30 పైసలు

ఎలక్షన్ పబ్లిసిటీ
1977 మార్చిలో జరగబోవు ఎన్నికలకు కావలసిన వాల్‌పోస్టర్లు, తోరణములకు పనికివచ్చు కాగితపు జండాలు, బ్యాడ్జీలు, వగైరాలు సకాలములో నప్పగించి చేయగలము.
సుధాకర్ లితో ప్రింటర్స్,
ఊర్వశి థియేటర్ ఎదుట - గాంధీనగర్, విజయవాడ-3.
ఫోన్: నం. 74567.

రాష్ట్రపతి శ్రీ అహ్మద్ మృతి

గుండెపోటుతో ఉదయం 8-52 గంటలకు ఆకస్మికంగా కన్నుమూత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

భారత రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ నేటిఉదయం గం.8.52 నిముషాల ప్రాంతంలో తీవ్రమైన గుండెపోటుతో మరణించారు.

ఈ వారం ప్రారంభంలో మలేషియా పర్యటన సందర్భంగా ఆయన కౌలాలంపూర్‌లో తీవ్ర అస్వస్థతకు గురై నిన్ననే అక్కడనుండి తిరిగి న్యూఢిల్లీ చేరుకున్నారు. ఫిలిప్పైన్స్, బర్మా పర్యటన కార్యక్రమాలను రద్దుచేసుకుని ఆయన సతీ సమేతంగా స్వదేశం చేరుకున్నారు.

నేటి ఉదయం గం.8-52 నిముషాల ప్రాంతంలో గుండె ఆగిపోయి ఆయన మరణించారని వైద్య ప్రకటనలో తెలిపారు. ప్రకటనపై డాక్టర్ లిగ్, డాక్టర్ పద్మావతి, డాక్టర్ భాటియా, డాక్టర్ కరోలీ సంతకాలు చేశారు.

ఆయన మరిపోయే సమయంలో ఆయన ప్రక్కన శ్రీమతి అబీదా అహ్మద్, ఆయన ఇరువురి సోదరీమణులు, ప్రధాని శ్రీమతి గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బరువా ప్రభృతులు ఉన్నారు.

సంతాప సూచకంగా అన్ని ప్రభుత్వ భవనాలపైన పతాకాలను అవనతం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలన్నింటినీ మూసివేశారు.

ఆయన మరణవార్త తెలియగానే ఆలిండియా రేడియో జాతీయ గీతాలను ప్రసారం చేసింది.

ఆలిండియా రేడియో మామూలుగా కార్యక్రమాలు ఆపివేసి రాష్ట్రపతి మృతి వార్త ప్రసారం చేసింది.

ఆయన నేటి ఉదయం ఆరు గంటల ప్రాంతంలో స్నానం గదికి వెళ్లిన సమయంలో గుండెపోటు తీవ్రమైందని, వెంటనే వైద్యబృందాన్ని పిలిపించటం జరిగిందని రాష్ట్రపతి భవనం ప్రతినిధి తెలిపాడు.

మొదట కొద్దిగా కోలుకుంటున్న లక్షణాలు కన్పించాయని, కానీవటికి స్పృహ కోల్పోయారని, అనంతరం తీవ్రంగా గుండెపోటు వచ్చి కన్నుమూశారని ఆ ప్రతినిధి తెలిపాడు.

ప్రధాని శ్రీమతి గాంధీ ప్రభృతులు ఉదయం గం. 8.45 నిముషాల ప్రాంతానికే రాష్ట్రపతి భవన్ వెళ్ళారు. కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బరువా, తివిధ దళాధిపతులు కూడా వెంటనే అక్కడకు చేరుకున్నారు.

13 రోజులు సంతాపం

ఆయన భౌతికకాయానికి అధికారం నాడు అంత్యక్రియలు జరుగుతాయని, 13 రోజులు సంతాప దినాలుగా ప్రభుత్వం ప్రకటించిందని ఆకాశవాణి తెలిపింది.

రాష్ట్రపతి మరణించగానే కేంద్ర మంత్రి వర్గం రాష్ట్రపతి భవన్‌లో సమావేశమై సంతాప తీర్మానాన్ని ఆమోదించింది.

రాష్ట్రపతి బాధ్యతలు నిర్వహిస్తూ మరణించిన రాష్ట్రపతుల్లో శ్రీ అహ్మద్ రెండవవాడు. లోగడ డాక్టర్ జాకీర్ హుసేన్ కూడా రాష్ట్రపతి బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలోనే మరణించాడు.

ఈ వార్త రేడియో లో ప్రసారం కాగానే జనం గుంపులు గుంపులుగా రాష్ట్రపతి భవనానికి వెళ్ళారు. ఆయన మృతి దేశాన్ని దిగ్భ్రమతో ముంచింది.

అంతిమ శ్రద్ధాంజలి పటించడానికి వీలుగా అంత్యక్రియలు జరిగేవరకు ఆయన భౌతికకాయాన్ని రాష్ట్రపతి భవన్‌లో వుంచుతారు.

అంత్యక్రియలు ఏర్పాట్లు యిప్పటినుండే ప్రారంభమయ్యాయని రాష్ట్రపతి భవన్ ప్రతినిధి తెలిపాడు.

విషాద ఛాయలు

రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మరణవార్త వలు మూలా వ్యాపించగానే రాజధాని నిండా విషాద ఛాయలు కమ్ముకున్నాయి.

శ్రద్ధాంజలి పటించటానికి వేలాది ప్రజలు రాష్ట్రపతి భవన్‌కు వెళ్ళారు.

ముందు వచ్చిన వారిలో కేంద్ర రాష్ట్ర మంత్రులు, కాంగ్రెసు తదితర రాజకీయ పార్టీల నాయకులు ఉన్నారు.

ఇతర పోట్ల ప్రజలు అత్యతతో రేడియో చుట్టుచేరి వార్తలకోసం అత్యతతో నిరీక్షిస్తున్నారు. రాష్ట్రపతి భవన్‌కు జగ్‌జీవన్‌రామ్ సతీ సమేతంగా వచ్చారు. వెంట శ్రీ బహుగుణ ఉన్నారు.

చండీఘర్‌లో ప్రభుత్వ కార్యాలయాలన్నిటినైనా తీయవలసిందిగా ఆదేశం అవనతం చేశారు. పంజాబ్, హర్యానా, చండీఘర్ ప్రభుత్వ కార్యాలయాలన్నిటినీ అహ్మద్ స్మృత్యర్థం మూసివేశారు.

మధ్యప్రదేశ్‌లో ఈ వార్త దిగ్భ్రాంతి గొలిపింది. ఇండోర్‌లో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, షాపులు వ్యాపార కేంద్రాలన్నిటినీ అయన గౌరవార్థం మూసివేశారు స్థానిక కాంగ్రెస్‌వాదులు శ్రీమతి అబీదా అహ్మద్‌కు సంతాప సందేశాలు పంపారు.

జమ్ము కాశ్మీర్‌లో సర్వత్రా జాతీయ పతాకాలు అవనతం చేసి ప్రభుత్వ, విద్యా సంస్థలను బంద్ చేశారు.

బొంబాయి, పాట్నా, మద్రాసులో ఈ విషాద వార్త వ్యాపించిన వెంటనే ప్రభుత్వ కార్యాలయాలపై పతాకాలు అవనతం చేశారు.

ఆకాశవాణిలో ప్రధాని ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

ప్రధాని శ్రీమతి గాంధీ నేటి రాత్రి 8.30 గంటలకు ఆకాశవాణి ద్వారా రాష్ట్రపతికి జోహార్లర్పిస్తారు.

మరికొన్ని చిత్రాలు, జీవిత సంగ్రహం 3 వ పేజీలో

లౌకిక, ప్రజాతంత్ర లక్ష్యాలకై జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి

భారత కమ్యూనిస్టుపార్టీ నివాళులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మృతిపట్ల భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ రాజేశ్వరరావు ప్రగాఢ సంతాపం వ్యక్తంచేశారు.

సంతాప ప్రకటనలో ఇలా ఉంది:

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఆకస్మిక మృతిపట్ల భారత కమ్యూనిస్టుపార్టీ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నది మన దేశ లౌకిక, ప్రజాస్వామ్య వ్యవస్థ, మన ప్రజా సంక్షేమ లక్ష్యాలకు ఆయన తమ జీవితాన్ని అంకితం చేశారు.

మన గొప్ప దేశం సాంప్రదాయాలను, విలువలను పరిరక్షిస్తూ ఆయన ఉన్నతోన్నత మయిన పదవిని అత్యంత హుందాగా నిర్వర్తించారు.

ఆయన చిరస్మృతికి, త్యాగానికి కమ్యూనిస్టుపార్టీ నివాళి అర్పిస్తున్నది ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నది.

లౌకిక సాంప్రదాయాలు మూర్తీభవించినవ్యక్తి అహ్మద్

ప్రధాని శ్రీమతి గాంధి జోహార్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

"మహత్తర భారతీయుడు, మహామనీషి, గొప్ప ముస్లిం" అని ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌ను ప్రధాని శ్రీమతి గాంధీ అభివర్ణించారు.

ఆయన మృతికి సంతాప సందేశమిస్తూ "ఇదొక పెద్ద విషాదం. విషాదం ముంచుకొస్తోంది. దీన్ని వ్యక్తం చేయడానికి మాటలు దొరకడంలేదు" అన్నారు.

రాష్ట్రపతి అహ్మద్ అస్వస్థతతో భారత ప్రజలు, ప్రభుత్వమూ తీవ్రంగా నష్టపోయాడు.

"దక్షిణులుడైన సహోదరుడను, చిత్త శుద్ధిగల వ్యక్తిత్వాన్ని, సేవా తత్వం, కర్తవ్యపరాయణతగల మనిషిని మనం కోల్పోయాం. ఆయన మహత్తర భారతీయుడు. మహామనీషి, గొప్ప ముస్లిం. మన ఉత్కృష్ట సాంప్రదాయాలకు ప్రతీక. మానవత్వం సంస్కృతి, మతం మూర్తీభవించిన వ్యక్తి" అన్నాడు

ఆయనకు "విస్తృతమైన అభిమానులు న్నాయి. క్రీడా అభివృద్ధికి ఎంతో కృషి చేశాడు. అన్ని వ్యవహారాలపట్ల ఆయన దృక్పథంలో ఎప్పుడు న్యాయం ఉండేది.

తుదిఘడియలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

నేటి ఉదయం వరుసగా రెండుసార్లు తీవ్రమైన గుండెపోటుకు గురై రాష్ట్రపతి మరణించారు. ఆయన వయసు 72 సంవత్సరాలు.

ఉదయం 6 గంటల ప్రాంతంలో ఆయన స్నానాల గదిలో గుండెపోటుకు గురై స్పృహతప్పి పడిపోయాడు.

మారు నిముషాల్లోనే డాక్టర్ వచ్చి చికిత్స చేశాడు. కొద్దిగా కోలుకున్నాడు. కాసేపున్న తర్వాత ఆయన మెల్లిగా కళ్లు తెరచి తనను పడకగదికి తీసుకెళ్ళవలసిందిగా డాక్టర్ కరోలీని కోరాడు. అయితే గుండెపోటు తిరిగి తీవ్రం కావచ్చునన్న ఆందోళనతో డాక్టర్ ఆయనను అక్కడనుంచి కదపరాదని నిర్ణయించుకున్నాడు.

ఈలోగా మరో ముగ్గురు వైద్య నిపుణులు వచ్చారు. మళ్ళీ పది నిముషాల్లో తిరిగి తీవ్రమైన గుండెపోటుకు ఆయన గురయ్యాడు. దానితో పూర్తి స్పృహ కోల్పోయాడు. నిముషాల్లోనే ఉపరాష్ట్రపతికి, ప్రధానికి, ఇతర వాయకులకు ఈ విషయం తెలిపారు.

మొట్టమొదట ప్రధాని శ్రీమతి గాంధీ రాష్ట్రపతి భవన్ చేరుకున్నారు.

ఆయన కన్ను మూసే సమయంలో ప్రధాని, బేగం అబీదా అహ్మద్, ఆయన ఇరువురు సోదరీమణులు అక్కడ వున్నారు.

ఆయనకు భార్య, ఇరువురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

ఒక కుమారుడు డాక్టర్ వర్సేజ్ అమెరికాలో వైద్య వృత్తి చేస్తున్నాడు. మరో కుమారుడు దాదర్‌దరేజ్ అహ్మద్ లండన్‌లోని ట్రినిటీ కాలేజీలో చదువుకుంటున్నాడు. కుమార్తె శ్రీమతి సేమినాథన్ కూడా అమెరికాలోనే ఉన్నారు.

తాత్కాలిక రాష్ట్రపతిగా శ్రీ జెట్టి ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 11

ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జెట్టి నేటి ఉదయం 10.40 నిముషాలకు రాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు.

ప్రధాన న్యాయమూర్తి ఎం. హెచ్. బేగ్ ప్రమాణస్వీకారం చేయించారు.

దోతి, షేర్వాని, అద్దరు టోపీ ధరించిన శ్రీ జెట్టి దేవునిపేరిట ప్రమాణ స్వీకారం చేశారు.

"రాజ్యాంగాన్ని కాపాడడానికి భారత రాష్ట్రపతి పదవీ కార్యక్రమాలను విశ్వసనీయంగా నిర్వర్తిస్తానని" భారత ప్రజల సంక్షేమానికి తన్ను తాను అంకితం చేసుకుంటానని అయన ప్రమాణం చేశారు.

ప్రమాణ స్వీకార కార్యక్రమం చూశాక ముసింది. ప్రసంగాలు లేవు

రాష్ట్రపతి పునర్విభజన అనంతరం శ్రీ జెట్టి మైసూరు శాసనసభకు శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. భూసంస్కరణల కమిటీకి అధ్యక్షులుగా పనిచేశారు. 1958-62 మధ్య కాలంలో మైసూరు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేశారు. తరువాత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ నాడార్ నియోజకవర్గంనుండి 1962 లో ఎన్నికై ఆర్థిక, ఆహార శాఖ మంత్రి పదవులనుకూడా నిర్వహించారు.



1968 పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ అయ్యారు. 1972 లో ఒరిస్సా గవర్నర్‌గా పనిచేశారు. తరువాత రాజీనామాచేసి 1974 ఆగస్టు 27 న ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు.

విజయవాడలో విషాదం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఫిబ్రవరి 11

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మరణవార్త పట్టణ ప్రజానీకానికి విషాదాన్ని కల్గించింది.

పట్టణంలోని వివిధ వర్గాల ప్రజలు వార్త తెలుసుకొని దిగ్భ్రాంతి చెందారు. రాష్ట్రపతికి గౌరవ సూచకంగా ముస్లింలు తలకు "టోపీ"(రుమాలు)కట్టుకున్నారు. మానవరహిత తదితర పనిపాటలలో "దువా" నమాజ్ (ప్రార్థన) చేశారు.

పట్టణంలోని కళాశాలలు, పాఠశాలలను రంజాన్ సూచకంగా మూసివేశారు. ప్రగతి నికేతన్‌లో సంతాపసభ జరిగింది.

సినిమాలు రద్దు

అన్ని థియేటర్లలో సినిమా ప్రదర్శనలను మూడు ఆటలను రద్దుచేశారు. ఒక కొత్త చిత్రం విడుదలను నిలిపివేశారు. డిస్ట్రిబ్యూషన్ కార్యాలయాలు మూసివేశారు.

అధికార వర్తమానం రానందున నేటి మధ్యాహ్నం వరకు కొన్ని ప్రభుత్వ కార్యాలయాలను మూసివేయలేదు. ధ్యాంపులు మూసివేయబడ్డాయి. పాతబస్తీలో పెద్ద షాపులను మూసివేశారు.

ఆకాశవాణి విజయవాడ కేంద్రం ఉదయం గం. 10.10 ని రాష్ట్రపతి మరణ వార్తను ప్రకటించింది.

గుంటూరులో జనతాపార్టీ కార్యవర్గ సమావేశం

గుంటూరు, ఫిబ్రవరి 11

రాష్ట్ర జనతాపార్టీ కార్యవర్గం, జనరల్ కౌన్సిల్ సమావేశాలు ఈరోజు ఉదయం 10.30 గంటలకు గుంటూరు రైలుపేటలోని శ్రీ జాషువా యజ్ఞనారాయణ ఇంటిలో ప్రారంభమయాయి.

ఈ సమావేశాల్లో లోకసభకు జనతాపార్టీ అభ్యర్థుల ఎంపిక జరుగుతుంది.

అంతకుముందు శ్రీయుతులు నీలం సంజీవరెడ్డి, తెన్నేటి విశ్వనాథం, గౌతు లచ్చన్న, పి. వి. ఎన్. రాజు ప్రభృతులకు రైలుస్టేషన్‌లో జనతాపార్టీ కార్యకర్తలు స్వాగతం చెప్పారు.

సమావేశంలో శ్రీయుతులు జి. సి. కొండయ్య, వి. రామారావు (ఎం.ఎల్.సి), డి. నరసింహం కందుల ఓబులరెడ్డి, పి. సత్యన్నారాయణరెడ్డి, రంగయ్యనాయుడు, బసంపూడి చక్రధర్, చల్లా లక్ష్మీనారాయణ (ఎం. ఎల్. ఎ.) ప్రభృతులు పాల్గొంటున్నారు.

శ్రీ సంజీవరెడ్డితో శ్రీ సుందరయ్య భేటీ

మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, జనతాపార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ నీలం సంజీవరెడ్డితో ఉదయం 9 గంటలకు ఇన్స్పెక్షన్ బంగళాలో తర్చలు జరిపారు.

చలపతిరావు అరెస్టు

అనకాపల్లి, ఫిబ్రవరి 11

రాష్ట్ర జనతాపార్టీ నాయకుడు శ్రీ వి. చలపతిరావును యిటీవల పోలీసులు 'మీసా' కింద అరెస్టు చేశారు.

అరెస్టు వారెంటున్న శ్రీ చలపతిరావు యిటీవల యిక్కడ జనతాపార్టీ ఎన్నికల ప్రచార సభ సందర్భంగా బైటకొచ్చాడు.

పోలీసులు శ్రీచలపతిరావును దౌష్ట్యంగా అరెస్టుచేసి, విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తీసుకెళ్ళారని, అది అక్రమమని జనతాపార్టీ రాష్ట్ర ప్రచార నిధాగం కన్వీనర్ శ్రీ కొమరగిరి కృష్ణమోహన్‌రావు ఒక ప్రకటనలో విమర్శించారు.

అనంతపురంలో విద్యార్థుల అరెస్టు

అనంతపురం, ఫిబ్రవరి 11

పట్టణంలో విద్యార్థులను సమీకరిస్తున్న అనంతపురంజిల్లా విద్యార్థి సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎ. కె. రంగారెడ్డి, కార్యవర్గ సభ్యులు శ్రీ నాగలింగయ్య, శ్రీ గోపాల్, నాగార్జున్‌లను పోలీసులు అరెస్టు చేశారు.

విద్యార్థులలో భయాందోళనలు సృష్టించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. నిరాహార దీక్షలపట్ల జిల్లా అధికారులు వ్యతిరేక వైఖరి తీసుకుంటున్నారు.

అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను విడుదల చేయాలని కోరుతూ వందలాది మంది విద్యార్థులు పోలీసు స్టేషన్ వద్ద ప్రదర్శన జరిపారు.

మరికొంత మంది అరెస్టు

ప్రదర్శన జరుపుతున్న విద్యార్థినాయకులతో మరికొంత మందిని కూడా అరెస్టు చేశారు.

ఉదయం 11 గంటలకు అరెస్టు అయిన వారిలో జిల్లా విద్యార్థి సమాఖ్య కార్యదర్శి శ్రీ అర్. రంగన్న, శ్రీ దామోదర్ ప్రసాద్, లాంధర ప్రసాద్, శ్రీ ప్రతీప్, శ్రీ కృష్ణారెడ్డి, శ్రీ రాములురెడ్డిలను అరెస్టు చేశారు.

యథావిధిగా లోక్‌సభ ఎన్నికల నిర్వహణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలను వాయిదా వేయటం స్వీకారం, తదితరమైన వాటికి సంబంధించి నిర్ణయించిన కార్యక్రమం ఎటువంటి మార్పు లేకుండాని ఎన్నికల కమిషన్ నేడు ప్రకటించింది.

గతంలో ప్రకటించిన లేఖల ప్రకారం కార్యక్రమం కొనసాగుతుంది అని ఎన్నికల కమిషన్ తెలిపింది.

దేశం సంక్షేమం పాటిస్తూన్న వారికి కాలపరిమితి స్వీకారంపట్ల ఆందోళన ఉంది.

భారత్ చేతి 3 వికెట్లకు 183 పరుగులు

బొంబాయి, ఫిబ్రవరి 11

భారత్ - ఇంగ్లాండులమధ్య నేడిక్కడ ప్రారంభమైన ఆఖరి క్రికెట్ టెస్ట్ టీ సమయానికి భారత్ మూడు వికెట్లు నష్టపోయి 183 పరుగులు చేసింది.

టీ సమయానికి గవాస్కర్ 70 పరుగులతోను బ్రిజేష్‌పటేల్ 18 పరుగులతోను బ్యాటింగ్ చేస్తున్నారు.

రాష్ట్రపతి మృతిలో ఆట జరుగుతుందో లేదో అన్న అంశంపై కొంత అనుమానం వచ్చింది రాష్ట్రపతి మృతికి శ్రద్ధాంజలి పటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించిన తర్వాత ఆట ప్రారంభించారు

జరగబోయే మహారాష్ట్ర లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో వస్త్రకారు రైతులు రాయితీలు, నేతన్నలవాడ ప్రయోజనాలు పట్టి న్యాయాలను దిగ్భ్రాంతిపరిచే దుణాలను తగ్గించడం ప్రభుత్వం ఒక శాసనాన్ని ప్రవేశపెట్టనున్నది.

విశాలాంధ్ర

1977 ఫిబ్రవరి 12 శనివారం

విషాదవార్త

భారత రాష్ట్రపతి శ్రీ ఫకృద్దీన్ అలీ అహ్మద్ నిన్న ఉదయం గుండెపోటువల్ల హఠాన్మరణం చెందినట్లు వెల్వడిన విషాద వార్త జాతినంతటినీ శోకసాగరంలో ముంచింది.

మలేషియా, బర్మా, ఫిలిప్పీన్స్‌లలో అధికారపర్యటనకై ఈ వారమే బయలుదేరి వెళ్ళిన శ్రీ అహ్మద్ అస్వస్థత కారణంగా అర్ధంతరంగానే విరమించుకొని స్వదేశానికి మొన్న ఉదయమే తిరిగి వచ్చారు. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ జారీచేయడం వగైరా అధికార విధులను నిర్వహించారు కూడా. అయినా అకస్మాత్తుగా తిరిగి గుండెపోటు రావడంతో మరణించారు.

1974 ఆగస్టులో అత్యధిక మెజార్టీతో ఎన్నికైన శ్రీ అహ్మద్ దేశం అత్యంత క్లిష్ట పరిస్థితుల నెదుర్కొన్న గత రెండున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రపతిగా తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు తొలుత అస్సాం రాష్ట్ర రాజకీయాలలో అనుభవం గడించిన శ్రీ అహ్మద్ తదనంతరం కేంద్ర మంత్రిమండలి సభ్యునిగా అనేక శాఖలను నిర్వహించిన పరిపాలనా దక్షుడు. 1931 నుండి కాంగ్రెస్‌వాదిగా వర్కింగ్ కమిటీ సభ్యుని మొదలు వివిధ హోదాల్లో ఆ పార్టీ వ్యవహారాల్లోనూ, దేశ రాజకీయాల్లోనూ కీలకపాత్ర వహించిన రాజకీయ వేత్త.

భారతదేశం లోని ప్రధాన అల్పసంఖ్యాక వర్గమైన ముస్లింల ప్రతినిధిగా శ్రీ అహ్మద్, అంతకుముందు 1967-69 సంవత్సరాల మధ్య రాష్ట్రపతిగానుండి ఈయనవలెనే ఆకస్మిక మరణానికి గురైన శ్రీ. జకీర్ హుస్సేన్ మనజాతి కత్యంత ప్రియతమమైన సుసాంప్రదాయంగా కొనసాగుతున్న లౌకిక భావనల ఆదర్శానికి, ఆచరణకూ ఉదాహరణలుగా పేర్కొనదగిన విశిష్ట వ్యక్తులుగా భారత చరిత్రలో చిరస్థాయిగా నిలచిపోతారు. కాగా వీరిద్దరి పదవీకాలం యిలా అర్ధంతరంగా విషాదాంతం కావడం ప్రత్యేకించి విచారించదగిన విషయం.

దుఃఖసాగరంలో నున్న శ్రీ అహ్మద్ సతీమణి బేగం ఆబీదాకు, యితర కుటుంబ సభ్యులకు, సుదీర్ఘ రాజకీయ జీవితంలో అసంఖ్యాకులైన ఆయన సన్నిహితులకు, సహచరులకు మా సానుతాపాన్ని వ్యక్తంచేస్తూ ఆయన స్మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం.

ఇంకా ఊపు నందుకోని ఎన్నికల ప్రచారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

లోక్‌సభ ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల నామినేషన్‌లు దాఖలు చేయడం ప్రారంభమైనా ఎన్నికల ప్రచారం ఇంకా పూనందుకోలేదు.

కొన్ని నియోజకవర్గాలలో ప్రచారం తీవ్రస్థాయిలో జరుగుతున్నది మరికొన్ని నియోజకవర్గాలలో డాలమందికోడిగా జరుగుతున్నట్లు పలువైపు ప్రాంతాలనుండి అందిన సమాచారం తెలుపుతున్నది.

ప్రధాన పోటీ దాదాపుగా రాజకీయ పార్టీలు తమ తమ అభ్యర్థుల జాబితాలను ఇంకా ప్రకటించవలసి వుంది. ఇప్పటికే ఏదో ఒక పార్టీ అభ్యర్థిత్వాన్ని పొందిన వారు ఎన్నికల కార్యాలయాలను నెలకొల్పి తమ మద్దతుదారులను సమీకరించారు.

బరోడా జిల్లాలోని రెండు నియోజకవర్గాలలోనూ జనతాపార్టీ తీవ్ర స్థాయిలో ప్రచారాన్ని సాగిస్తున్నది బరోడా నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థిగా తిరిగి పోటీ చేస్తున్న శ్రీ పటేలింగ్ రావు గైక్వాడ్ వచ్చే రెండు రోజులలో తన ప్రచారాన్ని ప్రారంభించవున్నారు.

బొంబాయిలో కేంద్ర వ్యాయ శాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. పాటిల్ గోలేలేవాడగా ముగ్గురు కాంగ్రెసు అభ్యర్థులు ఎన్నికల కార్యాలయాలను తెరచి ప్రచారాన్ని ప్రారంభించారు.

బొంబాయినుండి జనతా పార్టీ తరఫున పోటీ చేయుచున్నదని భావించబడుతున్న శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, శ్రీ రామ్‌జఠ్మలానీ ఢిల్లీనుండి తిరిగి వచ్చారు.

పూనా నగరం మినహా పశ్చిమ మహారాష్ట్రంలో ప్రచారం యింకా పూనుకోలేదు జనతాపార్టీ తన అభ్యర్థులను ఖరారుచేయడం కూడా యిందుకు ఒక కారణం.

కేంద్ర రక్షణ శాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. సుబ్బారెడ్డి తన నియోజకవర్గమైన తిరుపతిలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు

పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా, పశ్చిమ దినాజ్‌పూర్, ముర్షిదాబాద్, బర్ద్వాన్, హుగ్లీ జిల్లాలలో కూడా ప్రచారం పూర్తి స్థాయిలో వలసి వుంది జిల్లాల్లో మార్చి 16 న పోలింగ్ జరుగుతుంది

కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థుల జాబితాను ఖరారుచేసింది జనతాపార్టీ లేదితర ప్రతిపక్ష గ్రూపులు తమ తమ అభ్యర్థులను ఇంకా ఖరారుచేయవలసి వుంది.

ఎంపార్టీలు కూడా ఎన్నికల ప్రచారం ఇంకా పూనందుకోవలసివుందని తమిళనాడునుండి అందిన సమాచారం తెలుపుతున్నది.

జమ్మూ కాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించింది.

శోభాకళా మందిర్ వార్షికోత్సవాలు

కడప, ఫిబ్రవరి 9

కడప కళామందిర్ 8 వ వార్షికోత్సవాలు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో ఈనెల 6 వ తేదీన జరిగాయి. సమావేశాలకు జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎల్. నెంజీన రెడ్డి అధ్యక్షత వహిస్తూ తదుపరి పట్టణంలో సంగీత, నృత్య కళల అభివృద్ధికి కళామందిర్ పత్రికలు చేస్తున్న కృషిని ప్రశంసించారు.

శ్రీ సముద్రాల జూనియర్ ప్రసంగిస్తూ శాస్త్రీయ నృత్యాన్ని పెడదారిపడకుండా కృషి జేయాలన్నారు. పి. దిజ్జు. డి. ఎడ్మిన్యూటివ్ ఇంజనీరు శ్రీ సుబ్బారాయుడు ప్రసంగించారు. అకాశవాణి కళాకారుడు శ్రీ ఎ. శ్రీనివాసులు పాల్గొనిరి.

అంతకు ముందు కళామందిర్ శ్రీ రెక్టర్ శ్రీ ఎస్. కృష్ణమూర్తి స్వాగతం చెప్పారు. శ్రీ ఎం. పాపరాజు వందన సమర్పణ చేశారు.

ఎడ్లపాటి వెంకట్రావు, రత్నకవి అభినందనసభ

వెనిలి, ఫిబ్రవరి 9

వట్టిమూడి మిర్చి ప్రాజెక్టు అధ్యక్షులు శ్రీ యెడ్లపాటి వెంకట్రావు మిర్చి ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ ఎ. రత్నకవి గౌరవార్థం తెనాలి తాలూకా హరిజన, హరిజన క్రిస్టియన్ కాంగ్రెసు ఈనెల 7 వ తేదీన సభ ఏర్పాటుచేసింది సభకు అధ్యక్షతవహించిన అన్నపూర్ణ సహకార సంఘదారు ఫ్యాక్టరీ అధ్యక్షులు శ్రీ నన్నపనేని వెంకటరావు మాట్లాడుతూ శ్రీ జగజీవన్‌రామ్ ప్రభృతులు కాంగ్రెసు నుండి రాజీనామా చేసినప్పటికి కాంగ్రెసు ఎన్నికల్లో గెలుస్తుందని అన్నారు.

శ్రీ యుతులు ఆలపాటి ధర్మారావు, జి. జేకరత్నం, పున్నయ్య తోపెన్, టి. మాధ్యూస్, పి. అచ్యుతరావు: డి ఎస్ జి. తుంద్రమోక్షేశ్వరరావు, టి. సుబ్రహ్మణ్యం. టి. ఏసురత్నం, శ్రీమతి ఎన్. రాజకుమారులు ప్రసంగించారు.

శ్రీ ఎం. ఆశీర్వాదం స్వాగతవాక్యం పలికారు. శ్రీ వి. యూజీన్ వందన సమర్పణ చేశారు.

బోనస్ ఆర్డినెన్స్‌కి వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ, ఎ. ఐ. టి. యు. సి. ల పోరాటం

1975 సెప్టెంబరు 25 న ప్రభుత్వం జారీచేసిన బోనస్ ఆర్డినెన్సు, "ప్రజాస్వామ్యం" పై దెబ్బ, గుప్త పెట్టుబడిదారుల అపు చర్యప్రసాదం, మితవాద అభివృద్ధి విరోధక శక్తులకు "బోనస్". 1975 అక్టోబరు 6 వతేదీ న్యూఏజ్ పంచికలో భారత కమ్యూనిస్టుపార్టీ చైర్మన్, అఖిల భారత ట్రేడ్ యూనియన్‌కు అప్పటి ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ ఎస్ ఎ. డాంగే ఈ అంశంపై రాసిన మొదటి పేజి వ్యాసానికి శీర్షిక యిది.

ఆర్డినెన్సు జారీ కాగానే కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శి వర్గం విడుదల చేసిన తీర్మానం కూడా న్యూఏజ్ మొదటి పేజీలో ప్రచురింపబడింది.

ప్రభుత్వం అనుసరించిన కార్యక్రమ వర్గ వ్యతిరేక దర్యాప్తు ఖండించిన తొలి రాజకీయపార్టీ కమ్యూనిస్టుపార్టీ. ఈ మాతుకత దర్యాప్తు విశ్వసనీయతాన్ని బయటపెట్టిన దానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని ప్రారంభించిన తొలి కార్మిక సంఘం ఎ. ఐ. టి. యు. సి.

కమ్యూనిస్టుపార్టీ అసందిగ్ధమైన ప్రకటన చేసింది. "అభివృద్ధి నిరోధకమైన ఆర్డినెన్సు"ను వెనక్కితీసుకోవలసి, విధిగా రద్దుచేసి బోనస్ యిచ్చే పద్ధతి కొనసాగాలని పార్టీ డిమాండ్ చేసింది. కేంద్ర ట్రేడ్ యూనియన్లతో సంప్రదించకుండా, వాటిని కాదని ప్రభుత్వం తనదర్యాప్తీనుకుందని అది స్పష్టంచేసింది. ద్రవ్యోల్బణానికి మూల కారణం, పెట్టుబడిదారులాభాలు పెరగడమేనని, బోనస్‌ను రద్దు చెయ్యడం ద్రవ్యోల్బణాన్ని ఎన్నడూ అరికట్టజాలదని ఆ ప్రకటన స్పష్టంచేసింది.

అంతేకాదు. ఎస్. ఎ. డాంగే, భూపేష్ గుప్తా, ఇంద్రజిత్‌గుప్తాలతో కూడినకమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గ మొదటి అక్టోబరు 1 న ప్రధాన మంత్రిని కలుసుకొని. బోనస్ సమస్యపై కమ్యూనిస్టుపార్టీ దృక్పథాన్ని వివరించింది.

డాంగే, తమ రాసిన వ్యాసంలో జాతీయార్థిక రంగంపై ప్రభుత్వ "విపరీత"కు "ప్రత్యేకమైన ఏకాంత పదం" ఒక టుందనీ, "కార్మిక వర్గంపై దాడి చెయ్యడం, దాన్ని అదుపులో పెట్టడం. అణచివెయ్యడమే"నని స్పష్టంగా పేర్కొన్నారు. "ద్రవ్యోల్బణాన్ని అధిక ధరలనూ అదుపులో పెట్టాలంటే కార్మికుల వేతనాలను, బోనస్ మొదలైన సౌకర్యాలనూ తగ్గించెయ్యాలని పెట్టుబడిదారులు సర్వ సాధారణంగా యిచ్చే వరిచిత వినాదమే యిది."

ఆ దశకు సంబంధించిన దేశ పత్రికలు వేటినైనా తిరగేసి చూడండి. కమ్యూనిస్టు పత్రికలను మినహాయిస్తే బోనస్ ఆర్డినెన్సును ఖండిస్తూ రాసిన పత్రికల్కటి కూడా లేదు ప్రభుత్వం తీసుకున్న యీ కార్మిక వర్గ వ్యతిరేక తర్యాను ఖండిస్తూ చెన్నైలోనే ముందుకొచ్చిన పార్టీ, కమ్యూనిస్టుపార్టీ తప్ప మరొకటి లేదు. అలాగే, ఎ. ఐ. టి. యు. సి. తప్ప మరో కార్మిక సంఘమూ లేదు.

మాటవరస శేషో నిపిన తెలవడంకాదు. కమ్యూనిస్టుపార్టీ, ఎ. ఐ టి. యు. సి లు కార్మికులను కార్యాచరణకు పూనుకోవలసిందిగా పిలుపు కూడా యిచ్చాయి.

పశ్చిమ బెంగాల్లోని బిల్లావూర్ జూట్ మిల్లుల్లో కార్మికులు అక్టోబరు 4 న జాతీయతమైన ప్రదర్శన జరిపారు. పోలీసుల కాల్పులకు జరిపారు. తొలి రక్త బిందువులు చిందించవలసినది అక్కడే.

ముగ్గురు కార్మికులను అన్యాయికి తరలించాల్సి వచ్చింది ఒక్క పశ్చిమ బెంగాల్లోనే కాకుండా యితర చోట్లకూడా నభలూ, ప్రదర్శనలూ విద్యుత్తున ప్రాంతమయ్యాయి. ప్రభుత్వం కార్మికులపై చేసిన యీ దాడిని ఎదిరించే విషయంలో ఐక్య కార్యాచరణకు ఎ. ఐ. టి. యు. సి. కాయిక్తులా కృషి చేసింది.

బోనస్ కోతకు వ్యతిరేకంగా కార్మికుల కార్యాచరణ

ఆర్డినెన్సును ఖండిస్తూ ముందుకు రావలసిందిగా ఐ యన్. టి. యు సికి, హెచ్. యం. యస్‌కి, తదితర కేంద్ర కార్మిక సంఘాలకూ ఎ. ఐ. టి. యు. సి. విజ్ఞప్తి చేసింది. పశ్చిమ బెంగాల్లో అక్టోబర్ 3 న ఎ. ఐ. టి. యు. సి. ఐ. యన్. టి. యు సి నాయకులు 8 33 కారం కలసి బోనస్ యివ్వాల్సిందిగా యన్. టి. సి, మిశ్రాకి సంయుక్తంగా విజ్ఞప్తి చేశాయి.

అక్టోబరు 22 న సి ఎస్. ఎస్. (సెంట్రల్ న్యూస్ సర్వీస్) ప్రతినిధి ప్రధాన మంత్రిని ఇందుద్యోగ్య చేశారు. అందులో, ప్రధాని అయిన నిర్మాగమాటంగా అడిగిన ప్రశ్నలో, కార్మికులను "దిగ్భ్రాంతులను" చేసిన బోనస్ సమస్య గురించి అడిగిన దొకటి. ఈ అర్డినెన్సు కార్మికుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉద్దేశించబడలేదని ప్రధాని వాదించారు బోనస్ అర్డినెన్సుకు విరసనగా, తమిళనాడులో అక్టోబరు 21 న, రెండున్నర లక్షల కార్మికులు సమ్మె చేశారు. సమ్మె దాడులలో వివిధ కేంద్ర కార్మిక సంఘాలకు చెందిన వాడున్నారు. ఎ ఐ. టి. యు. సి కార్యకర్తలు దాదాపు 100 మంది అరెస్టు చెయ్యబడ్డారు. వివిధ కేంద్ర ట్రేడ్ యూనియన్లు ప్రత్యేకించి ఎ.ఐ.టి.యు సి. ఐ యన్.టి యు సి. ల సంయుక్త సమావేశాలు వివిధ రాష్ట్రాల్లో జరిగాయి. ఉమ్మడి కార్యాచరణను రూపొందించే లక్ష్యంతోనే యీ సమావేశాలు జరిగాయి.

నవంబరు 8.10 తేదీల్లో న్యూఢిల్లీలో ఎ. ఐ టి. యు. సి. సాధారణ సమితి సమావేశం జరిగింది. బోనస్ ఆర్డినెన్సును, కార్మికవర్గంపై ప్రభుత్వం చేసిన యితర దాడులనూ ఆ సమావేశం తీవ్రంగా ఖండించింది. కార్మికులనుండి పెద్ద ఎత్తున సంతకాలు సేకరించాలనీ, దేశవ్యాపిత నిరాహార దీక్షలు సాగించాలనీ ఆ సమావేశం పిలుపిచ్చింది.

ఆ నిరాహార దీక్ష, దేశమంతటా 1976 జనవరి 6న జరిగింది.

ఢిల్లీలోనూ అనేకచోట్ల, బహిరంగ స్థలాల్లో నిరాహార దీక్షలు జరపడానికి అనుమతి లభించలేదు. ఎ ఐ. టి. యు సి. పిలుపు మేరకు అనేక లక్షల మంది కార్మికులు నిరాహార వ్రతం పూనారు. ప్రభుత్వం అణచివేత కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ అణచివేత వివిధ ప్రాంతాల్లో తరతమ స్థాయిల్లో సాగింది.

దేశం మొత్తంమీద ఎ. ఐ టి. యు. సి. కి చెందిన కార్మికులు, నాయకులు 20 వేల మంది దాకా అరెస్టు చెయ్యబడ్డారు.

ఈ సమస్యను కమ్యూనిస్టుపార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులు ఉభయ సభల ముందుకి తీసుకొచ్చారు బాబీలో ప్రభుత్వం జారీచేసిన బోనస్ ఆర్డినెన్సును పార్టీ ప్రతినిధులు తీవ్రంగా గర్హించారు.

కార్మికుల బోనస్ కోసిపెయ్యటను తూండగా, తదితర అదాయాలు తగ్గిపోతుండగా, అంతరకంతకు అధికసంఖ్యలో కార్మికులు పనుల నుండి వెళ్ళగొట్టబడుతూండగా పెట్టుబడిదారుల లాభాలు ఎలా పెరుగుతూ పోయాయో న్యూఏజ్, పార్టీకి చెందిన యితర పత్రికలూ అనేక వ్యాసాలను ప్రచురించాయి.

కార్మికులపై ప్రత్యేకించి ప్రైవేటు రంగం దాడి

కార్మికులపై దాడి ప్రత్యేకించి ప్రైవేటు రంగం నుంచి ఎక్కువగా వచ్చింది. ఎమర్జెన్సీ పరిస్థితిని వినియోగించుకొని అత్యధిక లాభం పొందడానికి ప్రైవేటు యజమానులు ప్రయత్నించారు.

కాస్తో కూస్తో, యిదే దశలో కార్మికుల గణనీయమైన కొన్ని విజయాలను సాధించారన్న సంగతిని కూడా గుర్తించాలి. కొత్త ఒప్పందాలు అనేకం కుదుర్చుకోబడ్డాయి. కొన్ని పరిష్కారాలు, ప్రత్యేకించి ప్రభుత్వ రంగంలో మెరుగుపడ్డాయి.

తుదకు మారిన బోనస్ ఆర్డినెన్సును అనగా చేసుకొని, విజయం తమకు లభించినట్లుగా ప్రైవేటుయజమానులు బోనస్ చెల్లింపును ఎగకొట్టబడ్డారు. కార్మికులకు ఉద్యోగులను మోసంచేసే ప్రమాద ముందన్న ఆందోళనను ఎ ఐ టి. యు. సి. వ్యక్తంచేసింది. 1975 అక్కౌంట్లను పరిశీలిస్తే "తేలాయింత దగిన మిగులు" అనబడేదంటూ తప్పక చెప్పినదాన్ని అడ్డంపెట్టుకొని యీ బహిరంగ మోసం ఎలా పాగుతున్నదో బోధపడుతుంది.

1976 లో, లాభాలొస్తే నాలుగురూపాయల బోనస్ యివ్వాలన్నది కూడా తిరస్కరింపబడింది. ప్రభుత్వ రంగం పరిశ్రమలు కూడా అదే పని చేశాయి.

బోనస్ తప్పట్టాన్ని సవరించాల్సిందిగా కమ్యూనిస్టుపార్టీ, ఎ. ఐ టి. యు. సి. ఐ ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తూనే వచ్చాయి. ఐ ఎన్. టి యు. సి కూడా యీ విషయాన్ని అడిగింది.

అమ్షిడ్‌పూర్ మహాసభలో ఎ. ఐ టి. యు. సి బోనస్ సమస్యపై చేసిన ఒక తీర్మానంలో పరిశ్రమల యజమానులు ప్రభుత్వాన్ని ఈ విషయంలో ఏలా బురిడీకొట్టిందో పేర్కొంది.

ప్రభుత్వ వర్గాలు కొన్నింటికిఒకమేరకు జ్ఞానోదయమయింది. బోనస్ చట్టం కార్మికులకు అనుకూలంగా జరగాలేదన్న అంశాన్ని ప్రధాన మంత్రి గుర్తించారు. బోనస్ చట్టంలో మార్పులు చెయ్యాల్సిందని కోరేందుకు ఎ. ఐ. టి. యు. సి. ప్రతినిధివర్గం ప్రధాన మంత్రిని మరో మారు కలుసుకుంది.

బోనస్‌ని ఉత్పత్తితోను, వని తీరుతోను జోడించే ఓ కొత్త సూత్రం రూపొందించబడింది. అది స్టీరింగ్ కమిటీ ముందుంచబడింది. ఈ సూత్రాన్ని ఎ ఐ టి యు సి. అమోదించలేదు

1977 జనవరి 18 న కేంద్ర కార్మిక మంత్రి బోనస్ చట్టంలో కొన్నిమార్పులను సూచించారు. కంపెనీలు నికరలాభాలు చేసుకున్న సందర్భాల్లో ఓ 100 రూపాయలు బోనస్‌గా యివ్వాలన్నది ఈ మార్పుల్లో ముఖ్యమైనది.

ఈ సూత్రంలోవున్న లోపాన్ని ఎ. ఐ టి. యు. సి. జనవరి 29 న రాసినలేఖలో ప్రధానమంత్రిదృష్టికి తెచ్చింది. ఈమార్పులు 1976 సంవత్సరంలో ఏ తేదీనుంచి అమల్లోకి రావాలో స్పష్టంగా పేర్కొనలేదు. కాబట్టి, అది ఏ తేదీ నుంచైనా అమల్లోకి రావచ్చు. అంటే బోనస్, 1977 చివరనో, లేక 1978 లోనో చెల్లించాల్సి వుంటుంది అని కాని, కార్మికులకు తక్షణ లాభాన్ని చేకూర్చుతున్న మాట.

రెండో విషయమేమిటంటే నికర లాభమంటే ఏమిటో, మొత్తం లాభాల్లో నేటి నేటిని తీసివేస్తే నికర లాభం తేలుతుందో ఈ మార్పులు స్పష్టంగా వివరించలేదు దాంతో, యజమానులు మనీయూని మారేదు కాయ చెయ్యడానికి బోలెడన్ని లొసుగులు మిగిలాయి.

1976 లో పలువురు కార్మికులకు దీపావళి పండుగ ముందు "అడ్వాన్సు" యివ్వబడింది. ఈ మొత్తాలు బోనస్ మొత్తం కిందకు వస్తాయి. అంతకు ముందు వచ్చినగా అనేక దశాబ్దాలుగా కాము బోనస్ యిస్తున్నప్పటికీ, పని పరిస్థితులు, 1975 లో గాని, 1975 - 76 లో గాని బోనస్ యివ్వకుండా ఎగ్గొట్టాయి. ఉత్పత్తి, ఉత్పాదకతల ప్రాతిపదికమీద బోనస్ విషయంలో ఒప్పందాలు చేసుకోవడానికి, యజమానులు అనేకచోట్ల తిరస్కరించారు. అయినా కూడా కార్మికులు తమ పంతు పార్టగతను నిర్వర్తించారు. పారిశ్రామికోత్పత్తికి సంబంధించి దాదాపు అన్ని రంగాల్లోనూ కూడా ఉత్పత్తి పెరిగింది.

1975 కి గాని, 1975-76 సంవత్సరానికిగాని కార్మికులకు బోనస్‌ను నిరాకరించడం ఎంతమాత్రమూ సమంజసం కాదని ఎ. ఐ టి. యు. సి. స్పష్టంచేసింది.

వీటన్నింటిని బట్టి, బోనస్ ఆర్డినెన్సును ప్రభుత్వం ప్రవేశ పెట్టినప్పటినుంచీ కూడా, కమ్యూనిస్టుపార్టీ, ఎ. ఐ. టి. యు సి. లు రెండూ దాన్ని ఎదిరించకుండా వ్యతిరేకించడమే కాకుండా, దాని రద్దుకోసం పోరాటం జరుపుతూవచ్చాయి. ఆ పోరాటం యిప్పటికీ జరుగుతూనేవుంది. బోనస్ సమస్య కార్మికులకు అనుకూలంగా పరిష్కారమయ్యేదాకా కమ్యూనిస్టుపార్టీ, ఎ. ఐ టి యు. సి. లు ఈ పోరాటాన్ని కొనసాగిస్తూనేవుంటాయి.

రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి

డి. యం. కె. ఎన్నికల ప్రణాళిక

మద్రాసు, ఫిబ్రవరి 10

రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి యివ్వాలనే డిమాండ్‌ను డి యం.కె. తన ఎన్నికల ప్రణాళికలో పునరుద్ఘాటించింది. ఇది జాతి వ్యతిరేకమయినదిగానీ, వ్యోటు తత్వము గలదిగానీ కాదని ప్రకటించింది.

ఇది కేవలం ఆకర్షణకు యిచ్చే విరాళం కాదనీ, రాష్ట్రాలకు విస్తృతాధికారాలు యివ్వాలనే డిమాండ్‌తో కూడుకొని వున్నదనీ తెలిపింది. నేటి రోజులలో రాష్ట్రాలు అధికారాలకే కాకుండా పౌర హక్కులకు కూడా కోత పడిందని తెలిపింది.

ఓటరు వియంత్రుత్వాన్నోలేక ప్రజాస్వామ్యాన్నోఎన్నుకోవలసివుంటుందనితెలిపింది.

తమిళనాడులో జనతాపార్టీ అభ్యర్థుల తొలి జాబితా

మద్రాసు, ఫిబ్రవరి 10

తమిళనాడు జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ పి. రామచంద్రన్ మద్రాసు సెంట్రల్‌నియోజకవర్గంనుండి లోక్‌సభకు పోటీ చేస్తారు.

రాష్ట్రంలో జనతాపార్టీ అభ్యర్థుల తొలి జాబితా 11 మందితో నేడు ప్రకటించబడింది. రెండవ జాబితా వచ్చే ఆదివారం లేక సోమవారం ప్రకటించబడుతుందని శ్రీ రామచంద్రన్ తెలిపారు.

అభ్యర్థుల జాబితాకు రాష్ట్ర జనతాపార్టీ రాష్ట్రకార్యవర్గం. కేంద్రపార్లమెంటరీబోర్డు ఆమోదం లభించిందన్నారు.

నాగర్‌కోయిల్ నుండి శ్రీ కుమారి ఆనందన్, కరూర్ నుండి శ్రీ అర్. రాధ నాథన్‌చెట్టియార్, మయూరం నుండి శ్రీ యస్. గోపింద్‌స్వామి, కోయంబత్తూర్ నుండి శ్రీ వై. వెంకటకృష్ణన్, నీలగిరీస్ నుండి శ్రీ యస్. సంజగిరిదొర్, ధర్మపురి నుండి శ్రీ పి. పొన్నుస్వామి, కడలూర్ నుండి శ్రీ యస్. రాధాకృష్ణన్, పెరుంబుదూర్ నుండి శ్రీ టి. పి ఎలుములై, వెల్లూరు నుండి శ్రీ దండాయుధపాణి, మద్రాసు సెంట్రల్ నుండి శ్రీ పి. రామచంద్రన్ పోటీ చేస్తారు.

డి యం. కె లో ఎన్నికలపొత్తుకు సంబంధించి అడిగిన ప్రశ్నకు అయన సమాధానం చెప్పలేదు. ఎన్నికల పరిస్థితి రోజు రోజుకు మారుతున్నదని అన్నాడు.

రాష్ట్ర స్వతంత్రపార్టీ ప్రతినిధులు, సంయుక్త కాంగ్రెస్ కన్వీనర్ శ్రీ ఎ. జయరామన్‌లు నేడు తనను కలుసుకొని సీట్ల జేరాయింపుపై చర్చించారని శ్రీ రామచంద్రన్ తెలిపారు.

గత మహాడు దఫాలు లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసినమహిళలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

గతంలో 1962, 1967, 1971 లలో లోక్‌సభకు జరిగిన ఎన్నికలలో పోటీచేసిన మహిళలు, గెలుపొందిన స్థానాలు :

1962 లో 65 మంది, మహిళలు పోటీ చేయగా, 33 మంది, 1967 లో 66 మంది పోటీ చేయగా 28 మంది, 1971 లో 86 మంది మహిళలు పోటీ చేయగా 21 మంది ఎన్నికయ్యారు.

గుంటూరులో ఆర్.టి.సి. ఉద్యోగుల ప్రదర్శన

ఎంప్లాయీస్‌యూనియన్ విజయానికై నాయకులవిజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 10

ఆర్. టి. సి. ఎంప్లాయీస్ కేంద్ర యూనియన్ అదేశానుసారం గుంటూరు 1, 2 డిపోల కార్మికులు నేడు ఆర్.టి.సి ఎంప్లాయీస్ యూనియన్ పతాకాలు, బ్యానర్‌లు ధరించి, "ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ జిందాబాద్, హస్తం గుర్తుకే మన ఓటు, డి. ఎ. సు బకాయిలతో చెల్లించాలి" అని నినాదాలు యిస్తూ ఆర్.టి.సి. బస్టాండు అవరణలో ప్రదర్శన జరిపారు.

అనంతరం ఆర్. టి. సి. అవరణలో కేంద్ర యూనియన్ అధ్యక్షుడైన జింగ్ కార్యదర్శి శ్రీ యం. సూర్యనారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది.

ఆర్. టి. సి గుంటూరు డిపోల నాయకులు శ్రీ లింగాల వెంకటేశ్వర్లు, బ్రాంచి యూనియన్ నాయకులు శ్రీ మోహమ్మద్ ఇస్మాయిల్, బ్రాంచి యూనియన్ కార్యదర్శి శ్రీ కె. దేవయ్య, మినిస్టీరియల్ స్టాఫ్ నాయకులు శ్రీ బి. నాగేశ్వరరావు, శ్రీ ఎస్. వి. రావు మాట్లాడుతూ ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ 30 సంవత్సరాల ఉజ్వల పోరాట చరిత్రను సంతరించుకొనివున్నదనీ సంవరిత్యాగాలతోనే నిర్మింపబడిన యూనియన్ అనీ, కొందరు కార్మికులు కాని వారు కార్మికులలో అలుకుపెడుపు కొరకు పోటీ యూనియన్‌ను ఎర్పరచి చీలికలు తెస్తున్నారనీ ఈ విషయాన్ని కార్మికులు గుర్తించాలనీ సర్వీసు వెయిటేజీ పై నా అంగీకారం కుదరనిదే ఆర్. టి. సి. మేనేజిమెంటుతో యూనియన్ అగ్రిమెంటు చేసుకోబోదని ప్రమాదకరమైన రెగ్యులేషన్లు ప్రస్తుత సర్వీసు కండిషన్లలో వున్నాయనీ వాటిని కూడా రద్దు చేసుకోవాల్సిన అవసరముందని కార్మికులు తమ హక్కులను సాధించుకొనుటకు ఆర్. టి. సి, ఎంప్లాయీస్ యూనియన్ నాయకత్వాన ఐక్యంగా నిలబడి 25 వ తేదీన జరిగే యూనియన్ రికగ్నిషన్ ఎన్నికలలో ఆర్. టి. సి. యూనియన్‌కు బ్రహ్మాండమైన మెజారిటీని చేకూర్చేందుకు హస్తం గుర్తుకే ఓటువేయాలని విజ్ఞప్తి చేశారు.

కొందరు అధికారులు ఆర్. టి సి. ఎంప్లాయీస్ యూనియన్‌కు ఓటు వేయకూడదని బెదిరిస్తున్నట్లు తెలియవచ్చిందనీ, దీనిని యూనియన్ సహించబోదని హెచ్చరిస్తూ వర్కర్స్ యూనియన్ నిజస్వరూపాన్ని, దాని నాయకులు శ్రీ రామ్మోహన్ నిజస్వరూపాన్ని కార్మికులు గుర్తించి ఆర్. టి సి ఎంప్లాయీస్ యూనియన్‌కు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

మినిస్టీరియల్ స్టాఫ్ తరపున శ్రీ బి. నాగేశ్వరరావు మాట్లాడుతూ గుంటూరు నియోజకవర్గంలో మినిస్టీరియల్ స్టాఫ్‌లో కూడా ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్‌కు బలమున్నదని వివరించారు.

మార్క్సిస్టుపార్టీ నాయకుల విడుదలకు ప్రధానికి తంతి

విజయవాడ, ఫిబ్రవరి 10

అమ్మంగిల్లా మార్క్సిస్టుపార్టీ నాయకులు డాక్టర్ వై. రాధాకృష్ణమూర్తి తదితరులను వెంటనే విడుదల చెయ్యాలని కోరుతూ మార్క్సిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీయుతులు పి. సుందరయ్య, ఎం. బసవపున్నయ్యలు ప్రధాని శ్రీమతిఇందిరాగాంధీకి, చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు నేడు టెలిగ్రాం పంపారు.

ఆ టెలిగ్రాంలో శ్రీయుతులు వై. రాధాకృష్ణమూర్తి, చిర్రావూరి అక్కినరసయ్య, రావెళ్ళ సత్యనారాయణ, చింతలపూడి జగయ్య, కె. ఎస్. నరసింహారావుల విడుదలతో వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు.

వీరిని నక్సలైట్లుగా చిత్రీకరిస్తూ ముఖ్యమంత్రి పోలీసు అరికాళ్లు పేర్కొన్నారని వారు తెలిపారు.

మొదటి ఇద్దరు వ్యక్తులు 18 మహాసాధ్యాల తర్వాత డిసెంబరు 21 వ తేదీన విడుదలయ్యారు. జనవరి 20 వ తేదీ ఎన్నికల ప్రకటన వెలువడిన తర్వాత తిరిగి అరెస్టు చెయ్యబడ్డారు. ఈ విషయంపై తక్షణం జోక్యం కల్పించుకొని స్వేచ్ఛగా ఎన్నికలు జరిగేలా చూడాలని వారు తమ టెలిగ్రాంలో ప్రధాని ఎలక్షన్ కమిష

శ్రీ ఫకృద్దీన్ అలీ అహ్మద్ రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిననాటి ప్రసంగం

శ్రీ ఫకృద్దీన్ అలీ అహ్మద్ 1974 ఆగస్టు 24 న న్యూఢిల్లీ దర్బార్ హాలులో రాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ప్రథమంగా ప్రసంగిస్తూ "వినయ విధేయతలతో సంపూర్ణ సేవాభావంతో" నూతన పదవిని స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు.

నాడు ఆయన చేసిన ప్రసంగం యిలా వుంది:

"మన దేశం ఆర్థికంగా అనేక యిబ్బందులను ఎదుర్కొంటున్నది. సాంఘికంగా, ఆర్థికంగా వైరుధ్యంతో వుంటూ జనాభా పెరుగుదలతోవున్న భారత్‌లాంటి దేశంలో ఎన్నో సమస్యలు తప్పక ఎదురౌతాయి పెద్ద పెద్ద సవాళ్ళను ఎదిరించడంలోనేమానవుని శక్తి పుడుతుంది బయటనుండి ప్రమాదాలు ఎదురైనప్పుడు మన ప్రజలంతా ఏకత్రాటిపైన నడచిన విషయం మనకు తెలుసు మన ఆర్థిక సుస్థిరతకు ఏర్పడ్డ ప్రమాదాలను ఎదుర్కొనడంలో ఐక్యతా భావం పుమేకరావం ప్రదర్శించాలి

మన దేశంలో మహోత్కృష్టమైన రాజకీయవ్యవస్థవుంది మన ప్రజలకొరకు బడ్జెట్లు కట్టించి పనిచేసేవారు. మన శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులు ప్రపంచంలో గణతి కెక్కినవారు ఈ అవకాశాలతో, అపారమైన సహజవనరులతో మనం నిస్సంకోచంగా న్యాయమైన, సౌభాగ్యమైన ప్రగతిశీలమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించగలం ఈ రోజు ఐక్యత కావాలి. రాజకీయ ఐక్యతకాదు పట్టణవాసులైనా, పల్లెవాసులైనా, పేదలైనా, ధనికులైనా, పొలంలో పనిచేసినా ఫ్యాక్టరీలో పనిచేసినా మన ప్రజలందరి మనోధోరణులలో, హృదయాలలో ఐక్యత సాధించాలి.

నేడు ప్రపంచం సంక్షుభితంగావుంది. ఇటీవల అనేక సంఘర్షణలు చూశాం. అనేక ప్రాంతాల్లో కల్లోలాలు సంభవించే ప్రమాదం వుంది. భారతదేశం సర్వదా శాంతి కోసం నిలబడింది. దేశాలమధ్య స్నేహంకావాలనివెబుతున్నది. న్యాయం, సమానతల ప్రాతిపదికపై శాంతియుతంగా ప్రపంచ వివాదాలను పరిష్కరించుకోవాలని చెబుతున్నది.



లావోస్ అధ్యక్షులు సోఫనోవాంగ్‌కు రాష్ట్రపతి శ్రీ అహ్మద్ స్వాగతం చెప్పినప్పటి చిత్రం



హంగరీ అధ్యక్షులు లొసాంజికి శ్రీ ఫకృద్దీన్ అలీ అహ్మద్ స్వాగతం చెప్పిన దృశ్యం

హాలెండ్ యునైటెడ్ వర్కర్స్ పార్టీ ప్రథమ కార్యదర్శి గీరెక్‌తో సంభాషిస్తున్న రాష్ట్రపతి శ్రీ ఫకృద్దీన్ అలీ అహ్మద్

ఫిబ్రవరి 7 న, కొలాలంపూర్‌లో సుల్తాన్ ఇబ్రహీంతో శ్రీ అహ్మద్ దంపతులు

శ్రీ అహ్మద్ జనవరి 10 న న్యూఢిల్లీలోని విజ్ఞానభవన్‌లో భూకంపన ఇంజనీరింగ్ శాస్త్ర అంతర్జాతీయ సదస్సు మహాసభను ప్రారంభించినప్పటి చిత్రం

అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో అవార్డునందజేసిన శ్రీ అహ్మద్



నాగార్జున విశ్వవిద్యాలయానికి ప్రారంభోత్సవం చేసిన దృశ్యం

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ బేగ్‌చే ఇటీవల ప్రమాణస్వీకారం చేయించిన శ్రీ అహ్మద్

శ్రీ అహ్మద్ జీవిత సంగ్రహం

శ్రీ ఫకృద్దీన్ అలీ అహ్మద్ 1905 మే 13 న ఢిల్లీలో జన్మించారు.

శ్రీ అహ్మద్ ఉత్తర ప్రదేశ్‌లో గోండాలో ఢిల్లీలో హైస్కూలు విద్య నభ్యసించారు 1921 లో పంజాబ్ విశ్వవిద్యాలయంలో మెట్రిక్యులేషన్ పాసయ్యారు. తర్వాత ఇంగ్లండ్‌లో ఉన్నత విద్య నభ్యసించారు. 1928 లో బారిస్టర్ డిగ్రీ పుచ్చుకొని స్వదేశం తిరిగి వచ్చారు.

పంజాబు హైకోర్టులో అడ్వకేట్‌గా కొన్నాళ్ళపాటు పని చేశాక 1931 లో రాజకీయాల్లో ప్రవేశించారు. కాంగ్రెసుపార్టీలో చేరారు.

1935 వరకు పంజాబ్ హైకోర్టులో న్యాయవాదిగా పనిచేసి, తర్వాత అస్సాం హైకోర్టులో న్యాయవాదిగా పనిచేయడం ప్రారంభించారు.

1936 లో అస్సాం శాసనసభకు ఎన్నికయ్యారు 1 43.45 లో అస్సాం ఆర్థిక రెవెన్యూమంత్రిగా పనిచేశారు. 946 నుండి 1952 వరకు అడ్వకేట్ జనరల్‌గా పనిచేశారు

లౌకిక వాదంలో విశ్వాసం

ముస్లింలీగ్ మతతత్వ ధోరణిని దేశ విభజన వాదాని, వ్యతిరేకించి జాతీయోద్యమంలో కాంగ్రెసుతోనున్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ కోవకు చెందినవారు శ్రీ అహ్మద్. 1946 ఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థిగా ఆయన లీగ్ ప్రత్యర్థిచేత ఓడింపబడ్డారు స్వాతంత్రోద్యమంలో 1940 నుండి 5 సంవత్సరాలు జాగారాన జీవితం గడిపారు.

1954 లో రాజ్యసభకు ఎన్నుకొనబడ్డారు.

భారత్ న్యాయవాదుల ప్రతినిధివర్గ నాయకుడిగా సోవియట్‌లో 1945 లో పర్యటించారు 1957 లో బ.రా.స. పెళ్ళిన భారత ప్రతినిధివర్గ సభ్యులు, తిరిగి ఆయన అస్సాం శాసనసభకు 1957 లో. 1962 లో ఎన్నుకొనబడ్డారు. 1957 నుండి 1945 వరకు అస్సాం ఆర్థికమంత్రిపదవిని నిర్వహించారు.

1966 లో కేంద్ర మంత్రి పదవిని స్వీకరించారు. 1966 జనవరి నుండి నవంబరు వరకు ఇరిగేషన్, విద్యుత్‌శాఖలను, నవంబరునుండి 19 7 మార్చి వరకు విద్యాశాఖను, 1967 మార్చి నుండి 1969 ఫిబ్రవరి వరకు పారిశ్రామిక అభివృద్ధి, కంపెనీ వ్యవహారాల శాఖను నిర్వహించారు. 1969 ఫిబ్రవరి నుండి 1970 జులై వరకు పై రెండు శాఖలతోపాటు భారతదేశ వాణిజ్య శాఖను కూడా చూశారు.

1970 జులై నుండి 1974 లో రాష్ట్రపతి పదవికి కాంగ్రెసు అభ్యర్థిగా నియమించబడేవరకు కేంద్ర ఆహార, వ్యవసాయశాఖను నిర్వహించారు 1967, 71 ఎన్నికల్లో శ్రీ అహ్మద్ లోక్‌సభకు అస్సాంలోని బారపేట నియోజక వర్గంనుండి ఎన్నికయ్యారు.

1969 కాంగ్రెసు చీలికసంభవించగా అనంతరం కాంగ్రెసుపార్టీ రాజకీయాల్లో కీలకపాత్ర వహించారు.

1945 లో వివాహం చేసుకున్నారు. ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వున్నారు. శ్రీ అహ్మద్ క్రీడానక్తులు క్రికెట్, టెన్నిస్, ఫుట్‌బాల్‌లకు చెందిన సంస్థలతో సన్నిహిత సంబంధాలున్నాయి.

శ్రీ ఫకృద్దీన్ అలీ అహ్మద్ అయిదవ రాష్ట్రపతిగా 1974 ఆగస్టు 20 న ఎన్నికయ్యారు. కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ ఫకృద్దీన్‌కు మొత్తం పోలైన ఓట్లలో 80 2 శాతం రాగా ఆయనతో పోటీచేసిన శ్రీ త్రిదీప్‌చౌదరికి 19.8 శాతం ఓట్లు వచ్చాయి. 1974 అగస్టు 24 న శ్రీ అహ్మద్ రాష్ట్రపతి పదవీబాధ్యతలను స్వీకరించారు.

శాశ్వత కరువు ప్రాంతాల అభివృద్ధికి రు. 500 కోట్లు

హిస్సార్, ఫిబ్రవరి 10

5 వ ప్రణాళికలో దేశంలోని అనావృష్టికి గురయ్యే ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికా పెట్టుబడులు, వంస్లాగత రుణాలు ద్వారా రు. 500 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందని కేంద్ర వ్యవసాయ, నీటి పారుదల శాఖాస్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. సింథే విన్న తెలిపారు.

ఇక్కడి హర్యానా వ్యవసాయ యూనివర్శిటీ వదన్నులో మాట్లాడుతూ, దేశంలో 74 జిల్లాలను అనావృష్టికి గురయ్యే జిల్లాలుగా గుర్తించడం జరిగిందని, వాటిలో 3 మహేంద్రనగర్, భివాని రోహతక్ జిల్లాలు హర్యానాలోనివని ఆయన చెప్పారు.

అవసరమైన వనరులతో కొంత భాగాన్ని అందజేయడానికి కూడా ప్రపంచ బ్యాంకు అంగీకరించిందని ఆయన తెలిపారు.

1951 నుండి ప్రారంభమైన గత 4 ప్రణాళికల కాలంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో వార్షిక అభివృద్ధి రేటు 2 8 శాతం పెరిగిందని, కాగా 1900-47 మధ్యకాలంలో అది 0.1 శాతం మాత్రమే వుందని ఆయన చెప్పారు.

గత సంవత్సరం ఆహార ఉత్పత్తి 12 కోట్ల టన్నులకు పైగా జరిగిందని, అయితే మొదటి ప్రణాళికా ప్రారంభంలో అది 5 కోట్ల 50 లక్షల టన్నులు మాత్రమే జరిగిందని ఆయన అన్నారు.

పెంపొందుతున్న దేశ అవసరాల దృష్ట్యా ఆహార, వ్యవసాయ రంగంలో ఎంతమాత్రం వదలించ దోరణి వుండరాదని వ్యవసాయ సంస్థలకు, ఏజెన్సీలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీలంక పార్లమెంటు ప్రారోగ్

కొలంబో, ఫిబ్రవరి 10

శ్రీలంక పార్లమెంటును గవర్నర్ జనరల్ విలియం గోపల్లవ నేటి రాత్రి నుండి ప్రొరోగ్ చేస్తూ ఒక ప్రకటన జారీ చేశారు.

పార్లమెంటు సమావేశాలు మే 19నుండి తిరిగి ప్రారంభమౌతాయని ఆ ప్రకటనలో వుంది.

ప్రధాని సిరిమావో బండారునాయకే సలహాపై గవర్నర్ జనరల్ ఈ ప్రకటన చేశారు

ప్రధానికి చెందిన శ్రీలంక ప్రీడమ్‌పార్టీకి చెందిన దాలా మంది పార్లమెంటు సభ్యులు పార్టీ ఫిరాయించడాన్ని శ్రీలంక అంతిటా దృఢీకరించబడినివార్తలు ఒహళ్ళప్రచారంలో వున్నాయి. ఈహింసని రీతిలో వెలువడిన ఈ ప్రొరోగ్ ప్రకటన అందరికీ విస్మయం కల్గించింది.

24 సీట్లకు డి.ఎం.కె. పోటీ

కరుణానిధిచే మొదటి జాబితా విడుదల

మద్రాసు, ఫిబ్రవరి 10

తమిళనాడులో 24 లోక్‌సభ సీట్లకు పోటీ చేసే అభ్యర్థుల పేర్లను నేడు ఇక్కడ జరిగిన ఒక బహిరంగసభలో డి.ఎం.కె అధ్యక్షుడు శ్రీ ఎం. కరుణానిధి ప్రకటించారు.

ఇదే సభలో పార్టీ ఎన్నికల ప్రణాళికగా కూడా విడుదల చేయబడింది.

తమిళనాడు: పుదుచ్చేరి, కర్నాటక కేరళ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పోటీచేసే డి.ఎం.కె. అభ్యర్థుల రెండవ జాబితాను ఒకటి రెండు రోజులలో విడుదల చేస్తామని ఆయన అన్నారు.

నేటి జాబితాలో మాజీ మంత్రులు శ్రీ కె. రాజారామ్, (సేలం), శ్రీ ఎస్. రాజాంగం (చిదంబరం) పేర్లున్నాయి.

ఈ జాబితాలో రద్దయిన లోక్‌సభకు చెందిన ఆరుగురు సభ్యులు, రద్దయిన శాసన సభకు చెందిన పదిమంది సభ్యులు, ఒక రాజ్యసభసభ్యుని పేర్లుఉన్నాయి.

మొరార్జీ వ్యాఖ్యకు సుబ్రమణ్యన్ విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

జనతాపార్టీ టికెట్‌పై పోటీ చేయాల్సిందిగా తనకు ఆహ్వానం వచ్చిందని రాజ్యసభ నుండి తొలగింపబడిన శ్రీ సుబ్రమణ్యస్వామి నేడు ఇక్కడ అన్నారు.

విధేయతకు పార్టీ విధేయుడనే వదిలి వేశానని ఆయన అన్నారు.

శ్రీ సుబ్రమణ్యస్వామి అగ్ర గామిదళ నాయకుడు కాదని శ్రీ మొరార్జీ చేసిన వ్యాఖ్యను ఆయన దృష్టికి తీసుకరాగా "నాకు 30 సంవత్సరాల వయస్సు లేదు" అని సమాధానమిచ్చారు.

భారత్, అమెరికాలకు "ఇదే అదను"

న్యూయార్క్, ఫిబ్రవరి 10

భారత-అమెరికా వాణిజ్యం పెంచి, ప్రజలకు ఆహారధాన్యాలను మూడవ దేశంలో సంయుక్త పరిశ్రమలు నెలకొల్పేందుకు "ఇదే అదను"అని ఇక్కడి భారత రాయబారి శ్రీ శేషగిరిసింగ్ విన్న అమెరికా పెట్టుబడిదారులు, వ్యాపారుల సమావేశంలో అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ నుండి మురుగానందం తొలగింపు

మద్రాసు, ఫిబ్రవరి 10

రద్దయిన లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యుడైన యస్ ఎ మురుగానందం పార్టీ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నందుకుగానూ తమిళనాడు కమ్యూనిస్టు సమితి కార్యవర్గం ఆయనను పార్టీ నుండి బహిష్కరించింది.

పార్టీ బాధ్యతల నుండి యీనెల 8న ముథుగానందంను రిలీవ్ చేసినట్లు కమ్యూనిస్టు పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది.

కోస్తాంధ్ర ఖండసారి మిల్స్ అసోసియేషన్ సమావేశం

విజయవాడ, ఫిబ్రవరి 10

కోస్తాంధ్ర ఖండసారి మిల్సు అసోసియేషన్ సమావేశం ఈనెల 6 న తాడేపల్లిగూడెంలోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ హాలులో జరిగింది.

కార్యదర్శి శ్రీ ఆర్. నాగేశ్వరరావు అతిథులకు స్వాగతం పలికారు. శ్రీ కె. ధర్మారావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఖండసారి పంచదార పరిశ్రమలో రక్షణ నిబంధనల అమలుకు ప్రత్యేక ఉద్యమాన్ని చేపట్టిన ఫ్యాక్టరీస్, బాయిలర్స్ డిపార్టుమెంటుకు అసోసియేషన్ అధ్యక్షుడు కృతజ్ఞతలు తెలిపారు.

ఫ్యాక్టరీస్, బాయిలర్స్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యం. మధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొంటూ, తన శాఖ ఫ్యాక్టరీలలో రక్షణ్ణ సంక్షేమ నిబంధనల అమలు జరిగేట్లు చూస్తుందని తెలిపారు.

శాసనసభ్యులు శ్రీ అంజనేయులు వందన సమర్పణ చేశారు.

ఈ సందర్భంగా, ఈసీజన్‌లోనే రక్షణ నిబంధనల అమలుకు సంబంధించిన పోటీలను నిర్వహించాలని అసోసియేషన్ నిర్ణయించింది.

విజయవాడలో ఆర్.టి.సి. కార్మికుల ప్రదర్శన

విజయవాడ, ఫిబ్రవరి 10

ఎ.పి.యస్. ఆర్.టి.సి. ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర కార్యదర్శి వర్గం పిలుపు మేరకు, ఈరోజు రాష్ట్రవ్యాప్త ప్రదర్శనలో భాగంగా, ఆర్.టి.సి. రీజనల్ వర్క్‌షాప్, సబ్‌స్టోర్స్ కార్మికులు నేడు బ్యాడ్జీలు ధరించి కోరికల దినం జరిపారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో సుమారు 400 మంది కార్మికులు హాజరైన ప్రదర్శనలో క్రాంతి కార్యదర్శి శ్రీ బి. రామారావు ప్రసంగించారు.

1976 అక్టోబరు నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెంచిన కరువుభత్యాన్ని బకాయిలతోసహా వెంటనే చెల్లించాలని, పర్యేసు వెయిటేజ్ చెల్లిస్తూ మూడవ వేతన స్కేళ్ళు ఒప్పందాన్ని త్వరగా అమలుచేయాలనిఆయన డిమాండ్ చేశారు. పోటీ యూనియన్ అవలంబిస్తున్న వీలీకవాద, మేనేజ్‌మెంటు అనుకూల వైఖరిని ఆయన బిగ్గరగా విమర్శించారు.

గత 25 సంవత్సరాలుగా కార్మికుల భవిష్యత్తుకు మెరుగైన నర్వీసు కండిషన్స్‌కు నిరంతరం పోరాడుతున్న ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్‌కు రానున్న పెరి పిశేషన్‌లో అందరూ ఓటువేసి అత్యధిక మెజారిటీలో గెలిపించవలసిందిగా ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిస్టుపార్టీతో ఎన్నికల సర్దుబాట్లు

శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

కమ్యూనిస్టుపార్టీ కోరినట్లయితే ఆ పార్టీతో ఎన్నికల సర్దుబాటు సమస్యను తమ పార్టీ పరిశీలించగలదని ప్రజా వ్యవహారాల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ చెప్పారు.

అయితే ఇంతవరకు ఎన్నికల సర్దుబాట్లను కమ్యూనిస్టుపార్టీ కోరలేదని ఆయన తెలిపారు.

కమ్యూనిస్టుపార్టీ - జనతాపార్టీల మధ్య ఎటువంటి ఎన్నికల అవగాహన వుందట్లేదని శ్రీ మొరార్జీ దేశాయ్ చేసినట్లు చెప్పబడుతున్న ప్రకటనను ఒక విలేకరి ప్రస్తావించి ఈ వైరుధ్యాన్ని ఏ విధంగా పరిష్కరించగలరని కోరగా ఇందులో వైరుధ్యం ఏమీ లేదని ఆయనన్నారు.

ఒరిస్సా పర్యటన సందర్భంగా ప్రజలలో గల ప్రహ్లాదిని యిన ఉత్సాహాన్ని గురించి ఆయన ప్రసంగించారు. ఉపనేశ్వర్ సభకు హాజరయిన ప్రజల సంఖ్యను బట్టి చూస్తే ప్రజాధోరణిలో మార్పు కనిపిస్తున్నదని అన్నారు.

అశోక్‌సేన్‌తో విజయ్‌సింగ్ సహార్ పోటీ

కలకత్తా, ఫిబ్రవరి 10

పశ్చిమబెంగాల్ ప్రజాస్వామ్య కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ విజయ్‌సింగ్ నహార్ కలకత్తా వాయవ్య నియోజక వర్గం నుండి మాజీ కేంద్రమంత్రి శ్రీ అశోక్ సేన్‌ను ఎదుర్కొనబోతున్నారు

ఈ విషయాన్ని శ్రీ నహార్ నేడిక్కడ ప్రకటిస్తూ, రాయగంజ్, మిడ్నాపూర్‌లలో కూడా జనతాపార్టీతో సీట్ల సర్దుబాటు జరిగిందని తెలిపారు.

రాయగంజ్ నుండి మహమ్మద్ హుయిజ్ అలి తమ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తారని, మిడ్నాపూర్‌లో పోటీచేసే అభ్యర్థిని త్వరలో ప్రకటించడం జరుగుతుందని చెప్పారు.

రిపబ్లికన్ పార్టీకి బుల్దానా సీటు

మహారాష్ట్ర ముఖ్యమంత్రి వెల్లడి

బొంబాయి, ఫిబ్రవరి 10

మహారాష్ట్రలోని బుల్దానా లోక్సభ నియోజకవర్గం నుండి కాంగ్రెసు పార్టీ పోటీ చేయటం లేదు. ఈ నియోజక వర్గాన్ని రిపబ్లికన్ పార్టీ (సైక్వాడ్ గ్రూపు) కు వదలి వేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యస్. బి. చవాన్ నేడిక్కడ చెప్పారు.

బొంబాయి దక్షిణం, బొంబాయి సెంట్రల్ నార్త్ నియోజకవర్గాలలో పార్టీ అభ్యర్థులను గురించి ప్రశ్నించగా యిందుకుసంబంధించి తనకేమీ వర్తమానం అందలేదని, అయితే త్వరలో కొనసాగుతున్నాయని ఆయన చెప్పారు.

రాష్ట్ర మంత్రులకు ఆదేశాలు

శ్రీ రామారావు విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 10

ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించేందుకు తమ తమ జిల్లాలలోనే వుండవలసిందిగా రాష్ట్ర మంత్రులకు ఆదేశాలు నిర్వహణం ఎన్నికల పట్టాన్ని పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని రాష్ట్ర జనతాపార్టీ కార్యదర్శి శ్రీ వి. రామారావు నేడిక్కడ విమర్శించారు.

అధికార యంత్రాంగాన్ని వినియోగించటం ద్వారా ఓటర్లను ప్రభావితం చేసేందుకు ఇది దారితీస్తుంది. ఎన్నికలు ముగిసేవరకు ప్రభుత్వ యంత్రాంగాన్ని స్తంభింపజేసి ప్రజలకు ఆహారధాన్యం కల్పించడానికి తగు చర్య దారితీస్తుందన్నారు.

తక్షణమే కోర్కెం చేసుకొని అధికార పదవిని వినియోగించుకోవటాన్ని నిలుపు చేయవలసిందిగా ఎన్నికల కమిషన్‌ను ఆయన కోరారు.

దేశవ్యాపితంగా వివిధ పార్టీల ఎన్నికల గుర్తులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

జమ్ము - కాశ్మీరుకు చెందిన నేషనల్ కాన్ఫరెన్సును రాష్ట్రపార్టీగా ఎన్నికల కమిషన్ గుర్తించి వారికిని ఎన్నికల చిహ్నంగా కేటాయించింది.

కేరళలోని ముస్లింలీగ్ (ప్రతిపక్ష) ను ఎన్నికల కమిషన్ రాష్ట్రపార్టీగా జాతీయ పార్టీగా గుర్తించి బోటు చిహ్నాన్ని కేటాయించింది.

ఎన్నికల కమిషన్ నేడు పై పేరుకు రెండు నోటిఫికేషన్లు జారీచేసింది.

జమ్ము అండ్ కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్సు జమ్ము, కాశ్మీర్ రాష్ట్రంలో గుర్తించ పడిన రాజకీయపార్టీ. ఆ పార్టీకి "నాగలి" చిహ్నం వుంది.

అదే చిహ్నాన్ని వచ్చే ఎన్నికలలో తమ గుర్తుగా అంగీకరించాలని ఆ పార్టీ ఎన్నికల కమిషన్‌ను కోరింది. వారి విజ్ఞప్తి న్యాయమైనదేనని ఎన్నికల కమిషన్ భావించింది.

కేరళలో ముస్లింలీగ్ (ప్రతిపక్షం)రాష్ట్ర పార్టీగా గుర్తిస్తూ, ఒక చిహ్నాన్ని కేటాయించవలసిందిగా విజ్ఞప్తి చేసింది. 1970లో అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో ముస్లింలీగ్ (ప్రతిపక్షం) టికెట్‌పై ఏడుగురు ఎన్నికయ్యారని, అదే విధంగా గుర్తించబడ్డారని కేరళ అసెంబ్లీ కార్యదర్శి ఎన్నికల కమిషనరుకు తెలిపారు. ముస్లింలీగును రాష్ట్ర పార్టీగా గుర్తించేందుకు ఎన్నికల కమిషన్ సంతృప్తి చెందింది.

వివిధ పార్టీల ఎన్నికల గుర్తులు

జాతీయ, రాష్ట్రపార్టీలకు వున్నదుబంటి గుర్తులు ఈ క్రింది విధంగా వున్నాయి.

జాతీయ పార్టీ: ఇండియన్ నేషనల్ కాంగ్రెసు - ఆవు దూడ. ఇండియన్ నేషనల్ కాంగ్రెసు (అర్సైజ్ నేషన్) రాట్నం పడుకుకున్న స్త్రీ. భారతీయ జనసంఘ్ దీపం, భారతకమ్యూనిస్టుపార్టీ. కంకికొడవలి, సోషలిస్టు పార్టీ నృత్యం, మార్క్సిస్టుపార్టీ- సుత్తి, కొడవలి, నక్షత్రము. భారతీయ లోక్‌దళ్. తక్రంలో బాగలి పట్టిన రైతు.

రాష్ట్ర పార్టీలు: బిహార్ హర్యానా (ఉదయిస్తున్న సూర్యుడు) అఖిల భారతీయఆర్య సభ (వృత్తంలో వజ్రపు గుర్తు)

కేరళ: ముస్లింలీగ్ (నిషేధిత) ముస్లింలీగ్ (ప్రతిపక్షం (పడవ) కేరళ కాంగ్రెస్ (గుర్రము) కేరళ్యూనివర్శిటీ సోషలిస్టుపార్టీ (పారవట్టుకున్న మనిషి)

మహారాష్ట్ర పెజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ (ఇండి): మణిపూర్: మణిపూర్ పీపుల్స్ పార్టీ (నైఫలు), మణిపూర్ హిల్సు డైన్స్ యూనియన్ (సింహం)

నాగలాండ్: యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (కోడిపుంజు), పంజాబ్: సిరోయ్‌మణి (స్కేట్లు) తమిళనాడు ద్రవిడ మున్నేత్రకజగం (ఉదయిస్తున్నసూర్యుడు), గోవా, దయ్యూ,దామన్, దయ్యూ మహారాష్ట్ర వాది గోమంతక్ (సింహం) యునైటెడ్ గోయన్స్ (స్కేట్లుపియా గ్రూపు-రెండు ఆకులు) పుదుచ్చేరి: ద్రవిడ మున్నేత్రకజగం (ఉదయిస్తున్న సూర్యుడు) ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేత్రకజగం. రెండుఆకులు).

పత్రికలు, ప్రజలు భయాన్ని విడనాడాలి

శ్రీ మొరార్జీ విజ్ఞప్తి

కలకత్తా, ఫిబ్రవరి 10

ప్రజలు, పత్రికలు భయాన్ని విడనాడడం అత్యంత ముఖ్యమైన అంశమని జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ మొరార్జీదేశాయ్ నేడు చెప్పారు.

పత్రికలు భయపడటాన్ని నేను విందిం టున్నాను. మొత్తం దేశమంతటా భయానక పరిస్థితి నెలకొని వుంది. అత్యవసర పరిస్థితి ఉపసంహరించబడలేదు. అయితే కొద్దిగా సడలించబడింది. అందువల్లనే ప్రజలలో భయానక వాతావరణం నెలకొని వుంది అని ఆయన అన్నారు.

సి. డి. ఎఫ్. పోటీ

మద్రాసు ఫిబ్రవరి 11

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడానికి క్రిస్టియన్ డెమోక్రటిక్ ఫ్రంట్ నిర్ణయించింది.

ఈ నెల 13 న తమ అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తామని క్రిస్టియన్ డెమోక్రటిక్ ఫ్రంట్ నాయకులు తెలిపారు.

25 అంశాల కార్యక్రమాన్ని జనతా పరుస్తున్నామని సి. డి. ఎఫ్. ఎన్నికల ప్రణాళిక స్పష్టీకరించింది.

బస్సుప్రమాదంలో 8 మంది మృతి

హోషిపూర్, ఫిబ్రవరి 10

నిన్న ఇక్కడ నుండి 28 కిలోమీటర్ల దూరంలోని గార్గాల్ సమీపంలో కీలాపుర్ వైపు వెళుతున్న ఒక బస్సు ప్రమాదానికి గురైన పరిణామంగా డ్రైవర్, కండక్టర్‌తో సహా 8 మంది మరణించారు. మరో 32 మందికి గాయాలు తగిలినట్లు ఇక్కడి అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

బస్సు రోడ్డుప్రక్కన వున్న ఒక చెట్టుకు ఢీకొన్నప్పుడు ఈ దుర్ఘటన జరిగిందని ఆ వర్గాలు తెలిపాయి.

20 లక్షల బీడీ కార్మికులకు అదనపు సౌకర్యాలు

ఈ నెల 15 నుంచి అమలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

బీడీకార్మికుల సెస్సు చట్టం 1976 బీడీ కార్మిక సంక్షేమనిధి చట్టం 1976 ఈ నెల 15 తేదీనుంచి అమలులోకి వస్తాయి.

ఈ చట్టాల అమలువల్ల దేశంలోని 20 లక్షల బీడీ కార్మికులకు వైద్య, విద్య, గృహ సౌకర్యాలు కల్పించబడతాయి.

పై మేరకు కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ జారీచేసిందని అధికార ప్రకటనలో తెలిపారు.

వేర్‌హౌసులకు బీడీల తయారీకి కాను గోలుచేసే వారిదగ్గరనుంచి కిలో గ్రాము పొగాకుకు పావలా చొప్పున సెస్సు వసూలు చేయబడుతుందని నోటిఫికేషన్‌లో తెలిపారు.

ఈ సెస్సువల్ల ఏటా రు. 1.52 కోట్లు ఆదాయం వస్తుందని అంచనా.

లంచం పుచ్చుకున్న వైర్‌లెస్ ఇన్‌స్పెక్టర్ అరెస్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 10

మంగళగిరికి చెందిన వైర్‌లెస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. రాధాకృష్ణమూర్తి ఈనెల 8న లక్ష్మీరేడియో హౌసుకు చెందిన నాగభూషణం నుండి రు. 500 అంతం తీసుకుంటున్న సమయంలో హైదరాబాద్ సి బి ఆఫీసరు పట్టుకున్నారని సి. బి. ఐ శాఖ పోలీసు సూపరింటెండెంట్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన చెప్పారు.

హత్యకు పాల్పడ్డ మరువలు

హైదరాబాద్, ఫిబ్రవరి 10

ఉస్మానియా జిల్లా కార్లగడ్డ గ్రామంలో మొన్న ఉదయం మారకాయలదాడి దరించిన 4గురు మహిళలు నుగురు పురుషుల సాయంతో ఒక గ్రామస్థుని హత్య చేసిన ఘటన నిన్న వెలుగులోకి వచ్చింది

హత్యకు గురైన చిన్న పోచన్నతో హంతకులకు శత్రుత్వ మున్నట్లు చెప్పబడుతోంది ఈ మహిళలు అక్రమంగా అయనపై దాడి చేసి హత్య చేసినట్లు తెలుస్తున్నది.

పశ్చిమబెంగాల్‌లో రు. 6 1/2 కోట్ల అక్రమ సంపద స్వాధీనం

ఆదాయపుపన్ను అధికారులచే

కలకత్తా, ఫిబ్రవరి 10

1976-77 సంవత్సరం మొదటి 10 మాసాల్లో పశ్చిమబెంగాల్‌లో రు. 6 56 కోట్ల విలువ చేసే అక్రమ సంపదను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆదాయపు పన్ను కమీషనర్ శ్రీ పి. ఆర్. కృష్ణమూర్తి పేర్కొన్నారు.

నిన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, 1974.75, 1975-76 సంవత్సరాల్లో మొత్తంమీద వరుసగా రు. 1.40 కోట్లు, రు. 4.23 కోట్లు మాత్రమే స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

జనవరి చివరివరకు మొత్తం ఆదాయపు పన్ను, యితరి ప్రత్యక్ష పన్నుల వసూళ్ళు రు 276.16 కోట్ల మేరకు రికార్డు స్థాయిలో జరిగాయి. గాగా అంతకు ముందు సంవత్సరం ఇదే కాలంలో అవి రు. 225.57 కోట్లు మాత్రమే జరిగాయన్నారు.

చండీఘర్‌లో

లూధియానా సెంట్రల్ ఎక్సైజ్ అధికారులు ఒక వస్త్రంపై ఆకస్మిక దాడిచేసి రు. 30 వేల విలువచేసే నల్లబట్టలు, బోర్డులున్న 146 వస్త్రాలను స్వాధీనం చేసుకొన్నారు.

ఆర్.టి.సి. ప్రత్యేక బస్సులు

విజయవాడ, ఫిబ్రవరి 10

మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈనెల 15 నుండి 18 వరకు విజయవాడ, మచిలీపట్నం, గుడివాడ, నూజివీడు, తిరువూరు, జగ్గయ్యపేటల నుండి పుట్టపర్తి, శ్రీశైలం, ముమ్మిడివరం, పెడకాకినాడ, ఇబ్రాహీం, కలిదిండి, ముక్త్యాల, పేర్నాడు, మేళ్ళచెరువు, అమరావతికు ప్రత్యేక బస్సు నడుపబడతాయని ఎ.పి.యస్. ఆర్ టి సి. కృష్ణా డివిజన్ [విజయవాడ] ఒక ప్రకటనలో తెలిపింది.

ఆయా డిపోలవద్ద తగినన్ని రిజర్వేషన్ కౌంటర్లు కూడా కల్పించబడతాయి.

విశాఖపట్నంలో తెన్నేటి నామినేషన్ దాఖలు

హైదరాబాద్, ఫిబ్రవరి 10

రాష్ట్ర జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం విశాఖపట్నం లోక్‌సభ నియోజకవర్గంనుండి నేడు నామినేషన్ దాఖలు చేశారు.

హైదరాబాద్ నియోజక వర్గం నుండి శ్రీ టి. శ్రీనివాస రెడ్డి ఇండిపెండెంటు అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

బొంబాయినుంచి రెండు నామినేషన్‌లు

ఆరు లోక్‌సభ నియోజక వర్గాలు గల బొంబాయిలో నేడు ఇద్దరు ఇండిపెండెంటు అభ్యర్థుల మాత్రమే నామినేషన్‌లు దాఖలు చేశారు.

బొంబాయి వాయవ్యం నుండి శ్రీ బొరాల్ సిరోజ్ పాటిల్, బొంబాయి నార్త్ సెంట్రల్‌నుండి శ్రీరామ్‌జెఠమలానీ ఇండిపెండెంటు అభ్యర్థులుగా నామినేషన్‌ల దాఖలు చేశారు.

పూనా నియోజకవర్గం నుండి కూడా ఇద్దరు అభ్యర్థులు ఇండిపెండెంట్సుగా నామినేషన్ దాఖలు చేశారు.

మొత్తం 35 మందిచే నామినేషన్‌ల దాఖలు

దేశంలోని వివిధ ప్రాంతాలలో మొత్తం 35 మంది అభ్యర్థులు నామినేషన్‌ల దాఖలు చేసినట్లు న్యూఢిల్లీ నుండిన అనధికార సమాచారం తెలుపుతున్నది, వీరిలో ఎక్కువమంది ఇండిపెండెంటు అభ్యర్థులే.

నామినేషన్ దాఖలుకు ఫిబ్రవరి 17 చివరి తేది.

బెంగుళూరు దక్షిణం నుండి ముగ్గురి నామినేషన్‌లు

బెంగుళూరు దక్షిణం నియోజకవర్గం నుండి ఇద్దరు ఇండిపెండెంటు అభ్యర్థులు, ఒక డి. యం. కె. అభ్యర్థి మొత్తం ముగ్గురు నేడు నామినేషన్‌ల దాఖలు చేశారు.

హితేంద్రదేశాయ్‌కి గోద్రా సీటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

కేంద్ర మంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్‌కి గుజరాత్‌లోని గోద్రా లోక్‌సభ సీటును కాంగ్రెసు ఎన్నికల కమిటీ కేటాయించింది.

రద్దయిన లోక్‌సభలో ఈ సీటును జనతా పార్టీ నాయకులు శ్రీ పీలూమోడి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ముస్తాక్ అహ్మద్‌పై విచారణ ప్రారంభం

ఢాకా, ఫిబ్రవరి 10

బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షులు కొందకర్ ముస్తాక్ అహ్మద్‌పై విచారణ జరుపుతున్న ప్రత్యేక సైనిక కోర్టు గత రెండు రోజులుగా ఏడుగురు ప్రాసిక్యూషన్ సాక్షుల కథనాన్ని విన్నది.

అహ్మద్‌పై అవినీతి, అధికార దుర్వినియోగానికి సంబంధించిన అరోపణలు వున్నాయి. సాక్ష్యం చెప్పిన ఏడుగురు ఆయనవద్ద పనిచేసిన అధికారులు, సిబ్బంది సభ్యులే.

• • •

వీత్నాం - జి. డి. ఆర్. ల ఒప్పందం

హనోయ్: వియత్నాం - జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్‌లు ఆర్థిక, సాంకేతిక, శాస్త్రీయ రంగాలలో సహకారానికి సంబంధించిన ఒప్పందంపై సంతకాలు చేశాయి.

వియత్నాం, జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ ప్రజాస్వామ్య గ్రామీణవర్గ పార్టీల మధ్య, ప్రభుత్వాల మధ్యగల సన్నిహిత సోదర సంబంధాలు మరింత పటిష్టపరచ మన్యాయని ఒప్పందంపై వ్యాఖ్యానిస్తూ వాన్‌దాన్ తెలిపింది.

• • •

సోషలిస్టు దేశాలతో స్పెయిన్ దౌత్య సంబంధాలు

మాడ్రిడ్: సోవియట్ యూనియన్, హంగరీ, పోలెండ్ వేకియాలతో స్పెయిన్ నిన్న దౌత్య సంబంధాలను ఏర్పాటు చేసుకున్నది.

సోషలిస్టు దేశాలతో మామూలు సంబంధాల ఏర్పాటుకు మూడుదశాబ్దాల క్రితం ప్రారంభించిన కార్యక్రమం క్రింద యిప్పటికి ఏడు దేశాలతో స్పెయిన్ దౌత్య సంబంధాలు ఏర్పాటు చేసుకున్నది.

గుంటూరు జిల్లా చేనేత పారిశ్రామిక సమాఖ్య సమావేశం

విజయవాడ, ఫిబ్రవరి 11

గుంటూరు జిల్లా చేనేత పారిశ్రామిక సమాఖ్య వార్షికసభ్య సమావేశం ఈ నెల 8 వ మంగళగిరి వట్టుణ కాంగ్రెసు కార్యాలయంలో రాష్ట్ర చేనేత పారిశ్రామిక ప్రధాన కార్యదర్శి శ్రీ గోలి వీరాంజనేయులు అధ్యక్షతన జరిగింది.

సమావేశానికిటిల్లా చేనేతపారిశ్రామికసమాఖ్య అధ్యక్షులు, తెనాలి పీపర్సు సొసైటీ ఛైర్మన్ శ్రీ దామర్ల సుబ్బారావు, సంఘకార్యదర్శులు శ్రీ యుతులు రాపాక్షువి గురుమూర్తి, వెంకటేశ్వరరావు, అనుముల వెంకటేశ్వర్లు శ్రీ వీరరాఘవయ్య తదితరులు హాజరయ్యారు.

301 సీట్లకు కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 10

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ ఇప్పటికి 301 స్థానాలకు మాత్రమే అభ్యర్థులను ఎన్నిక చేయగలిగింది.

ఆంధ్రప్రదేశ్, గుజరాత్ మధ్యప్రదేశ్ మహారాష్ట్ర, ఒరిస్సా, పంజాబు రాష్ట్రాల పాక్షిక జాబితాలు ప్రకటించబడ్డాయి

బీహార్, కేరళ, నాగాలాండ్, తమిళనాడు ఉత్తరప్రదేశ్, ఢిల్లీ,పుదుచ్చేరిలతో సంబంధించి ఎటువంటి జాబితా వెలువడలేదు.

ఎన్నికల కమిటీ ఫిబ్రవరి 2 నుండి వ్రతిరోజూ సమావేశమౌతున్నది ఎన్నికల కమిటీ వరి ఎప్పటికి పూర్తి అవుతుందో ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వి. రాజు చెప్పలేని స్థితిలో వున్నారు. ఫిబ్రవరి 12 నాటికి ఈ కమిటీ తన పనిపూర్తి చేయాల్సివుంది.

కలెక్టర్ శ్రీ రావుతో కృష్ణాజిల్లా స్వాతంత్ర్య యోధుల భేటీ

విజయవాడ, ఫిబ్రవరి 10

కృష్ణాజిల్లా స్వాతంత్ర్య సమరయోధుల అసోసియేషన్ ప్రతినిధి వర్గం ఈ నెల 8 న జిల్లా కలెక్టర్ శ్రీ పి. యస్. రావుతో సమావేశం జరిపింది.

అసోసియేషన్ ఛైర్మన్ శ్రీ బి. రామక్రిష్ణం, ప్రధాన కార్యదర్శి శ్రీ జె సత్యనారాయణ నాయకత్వానగల ఈ ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు యస్. ఆనందరావు, ఇ లింగయ్య, యస్. శేషగిరిరావు, కె. పాండురంగారావు, యం. అక్కయ్యలు వున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటానికి చిహ్నంగా విజయవాడలో ఒక భవనాన్ని నిర్మించేందుకుగాను అసోసియేషన్ నిధులు సమకూర్చుకున్నట్లయితే స్థలంసేకరించివ్వడానికి కాను కృషి చేస్తానని హామీ యిచ్చారు.

అలానే గుడివాడలోని గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధుల స్మారకస్థూపం అసోసియేషన్‌కు అప్పగించడానికి కాను తర్జలు తీసుకుంటానని హామీ యిచ్చారు.

భూములు అమితంగా స్వాతంత్ర్యయోధులకు భూములు అప్పగించే విషయాన్ని ప్రస్తావిస్తూ, అప్పగించడానికి భూములు అల్పంగా ఉన్నట్లయితే వాటిని తమదృష్టికి తీసుకు రావల్సిందిగ

ఉత్తరప్రదేశ్‌లో 10 స్థానాలకు కమ్యూనిస్టు అభ్యర్థుల ప్రకటన

ప్రజాస్వామ్య కాంగ్రెస్‌తో సర్దుబాట్లు; శ్రీ బిఖాలాల్ వెల్లడి

లక్నో, ఫిబ్రవరి 10

ఉత్తరప్రదేశ్‌నుండి లోక్‌సభకు పోటీ చేసే కమ్యూనిస్టు అభ్యర్థులలో 10 మంది పేర్లను ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బిఖాలాల్ (ఎం ఎల్.ఎ) వే డిక్కడి విడుదల చేశారు.

రాష్ట్రంనుండి రద్దయిన లోక్‌సభకు ఎన్నికయిన ఐదుగురు కమ్యూనిస్టు సభ్యులూ, రాష్ట్ర శాసనసభలోని ముగ్గురు కమ్యూనిస్టు సభ్యులేకాక యీ జాబితాలో వున్నారు.

కాంగ్రెసుతోగానీ, జనతాపార్టీతో గానీ ఎన్నికల పొత్తు పెటుకోబడదని నిన్న యిక్కడ సమావేశమయిన రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యదర్శివర్గం నిర్ణయించిందని ఆయన అన్నారు.

"కాంగ్రెస్ ఫర్ డెమొక్రసీ" పార్టీతో సీట్ల సర్దుబాట్లు చేసుకోవాలని కార్యదర్శివర్గం నిర్ణయించిందని ఆయన అన్నారు. ఇటీవలే యీ రెండు పార్టీలకు చెందిన ప్రతినిధులు ఢిల్లీలో మొదటి దఫా చర్చలు జరిపారు.

ఈ రెండు పార్టీల అభ్యర్థులమధ్య పోటీ లేకుండా వుండునట్లు సర్దుబాట్లు చేసుకోవడం జరుగుతుందన్నారు.

సర్దుబాటుకు ఐదుగురు యితర పార్టీల అభ్యర్థులకు తోడ్పాటు యిచ్చే విషయాన్ని ఆ వ్యక్తి గుణగణాలనుబట్టి రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం నిర్ణయిస్తుందని ఆయన అన్నారు.

లోగడ లోక్‌సభకు ఎన్నికైన ఐదుగురు అభ్యర్థులు శ్రీ సర్జూ పాండే (గజీపూర్) శ్రీ జార్జిరాయ్ (ఘోసి) శ్రీ ఇషాక్ సంధాలి (ఆజమ్‌గఢ్) శ్రీ విజయపాల్‌సింగ్ (ముజఫర్ నగర్) శ్రీ ఎస్. ఎం బెనర్జీ (కాన్పూర్), శ్రీ సర్జూ పాండే, శ్రీ ఎస్. ఎం. బెనర్జీలు 1967 నుండి పైన తెలిపిన నియోజక వర్గాల నుండి ఎన్నికై వచ్చారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 10

లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రం నుండి పోటీ చేసే పార్టీ అభ్యర్థులను ఎంపిక చేసేందుకై, రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితి సమీక్షించేందుకు రెండురోజులపాటు జరిగే ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం నేటి సాయంత్రం ఇక్కడ మఖ్దూం భవన్‌లో ప్రారంభమైంది.

సమావేశానికి శ్రీ మందిపాటి నాగిరెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితులు పరిణామాలపై కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ నివేదిక యిచ్చారు. (వి. వి)

మార్చి 20 న రాష్ట్రంలో ఓట్ల లెక్కింపు ప్రారంభం

హైదరాబాదు, ఫిబ్రవరి 10

రాష్ట్రంలో ఓట్ల లెక్కింపు ఎన్నికలు జరిగిన నాల్గవ రోజున అనగా మార్చి 20 న ఉదయం 8 గంటలకు ప్రారంభ మౌతుంది.

మార్చి 23 నాటికి ఫలితాల ప్రకటన పూర్తి అవుతుందని నేడు యిక్కడ ఎన్నికల అధికారికో ఎన్నికల ప్రధానాధికారి శ్రీ కె. బి. లాల్ అన్నారు. తొలి ఫలితం మార్చి 20 సాయంత్రం 5 గంటల తరువాత ప్రకటించ బడుతుందన్నారు.

రాష్ట్రంలో ఒక రోజు పోలింగు అనగా మార్చి 16 ఉదయం 8 గంటలు మొదలుకొని సాయంత్రం 5 గంటలకు ముగుస్తుందన్నారు. బారెట్ పద్ధతి కాంటర్ సైల్ సైడ్ ఓటరు వేలి ముద్రగానీ, సంతకంగానీ చేయనవసరం లేదన్నారు.

రాష్ట్రంలో ఈసారి ఓటు హక్కుగల వారు 276 లక్షల మంది వున్నారని గత లోక్‌సభ ఎన్నికల్లో ఇది 247 లక్షలు మాత్రమే వున్నదని ఆయన తెలిపారు

వివిధ పార్టీలు, వ్యక్తులకు ఎన్నికల గుర్తు కేటాయింపును ఫిబ్రవరి 21న చేపడతామన్నారు.

నామినేషన్ పత్రాలు దాఖలుచేసే చివరి తేదీ ఫిబ్రవరి 17, న్యూస్రిటిని ఫిబ్రవరి 18, ఉపసంహరణకు 21 వ తేదీ నిర్ణయించామన్నారు.

ఐక్య సంఘటనలోని పి. ఎస్. పి. నుంచి నలుగురు బహిష్కరణ

తిరువనంతపురం, ఫిబ్రవరి 10

కేరళ అధికార ఐక్య సంఘటనలోని భాగస్వామ్యపార్టీ అయిన ప్రజా సోషలిస్టుపార్టీ నుంచినలుగురు సభ్యులను బహిష్కరించారు.

ఎన్నికల సర్దుబాట్ల సమస్యపై చర్చలు కొనసాగుతున్న సమయంలోనే శ్రీ గోపినాథ పిళ్లై నాయకత్వాన ఒక గ్రూపు ఐక్య సంఘటన నుంచి విడిపోయి ప్రతిపక్ష ఐక్యసంఘటన పార్టీలతో చర్చలు కొనసాగించడానికి నిర్ణయించింది.

అధికార ఐక్యసంఘటననుంచి విడిపోయి లోక్‌సభ, శాసనసభ స్థానాలకు పోటీ చేయడానికి తమ రాష్ట్రకమిటీ పార్లమెంటరీ బోర్డు నిర్ణయించాయని ఆయన అన్నారు.

బహిష్కరణ

రాష్ట్రపార్టీ కార్యదర్శి శ్రీ జి. పి. మంగళోదయన్ ప్రత్యేక ప్రకటన విడుదల చేస్తూ శ్రీయుతులు గోపీనాథపిళ్లై, అత్తింగల్ గోపాలన్నాయర్, పీతాంబరన్ (అంతా శాసనసభ్యులు) తమ పార్టీనుండి బహిష్కరించడం జరిగిందని రాష్ట్రకమిటీ, పార్లమెంటరీబోర్డు సమావేశంలో సైనేరకు నిర్ణయం తీసుకోబడిందని వివరించారు.

నిరాయుధీకరణపై ఐ. రా. స. ప్రత్యేక సభ

జెనీవా, ఫిబ్రవరి, 10

1978 లో నిరాయుధీకరణ పై జెనీవా జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సభకు సన్నాహక సంఘంలో జరగబోతో సహా 54 దేశాలను నిన్న నియమించారు. వీటిలో చైనాలేదు

జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు హామిల్టన్ షర్లీ అమర్ సింఘే (శ్రీలంక ఈ కమిటీ నియమించారు ప్రత్యేక సమావేశం జరపాలన్న తీర్మానం 1976 అక్టోబరు శీతాకాల సభలో జరిగింది

సోవియట్ తోసహా ధనిక సంపన్న రాష్ట్రాలు అమెరికా, బ్రిటన్ ఫ్రాన్స్, ఇంకా అఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా పేద దేశాలు. తూర్పు యూరప్ ప్రాంతాలవారీ సన్నాహక కమిటీలో సభ్యులను నియమించారు.

భుట్టోతో అరాఫత్ చర్చలు

లాహోర్, (పాకిస్తాన్) ఫిబ్రవరి 10

పశ్చిమాసియాకు సంబంధించిన వివిధ అంశాలపైన పాలస్తీనా విముక్తి సంఘటన నాయకుడు యాసర్ అరాఫత్ నిన్న ప్రధాన మంత్రి జుల్ఫికర్ అలీభుట్టోతో చర్చించినట్లు పాకిస్తాన్ విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

వివిధ సమస్యలపై విముక్తి సంఘటన వైఖరిని పాలస్తీనా నాయకులు వివరించారని ప్రతినిధి అన్నారు.

దాదా ముఖ్యమైన చర్చలు జరిపేందుకు అరాఫత్ వచ్చారని అంతకుముందు భుట్టో విలేకరులతో అన్నారు. ఈ రోజు చర్చల సందర్భంగా అరబ్ ప్రజలకు, పాలస్తీనా అభ్యర్థికి పాకిస్తాన్ తోడ్పాటును భుట్టో పునరుద్ఘాటించారని అధికార ప్రతినిధి అన్నారు. అరాఫత్ పాకిస్తాన్‌లో రెండు రోజులుంటారు.

ఇజ్రాయిల్ విరమణపై పశ్చిమాసియా ఒప్పందం

ఆక్రమిత అరబ్ ప్రాంతాలన్నింటినుండి ఇజ్రాయిల్ ఉపసంహరించుకోవడంపై అరవడి పశ్చిమాసియా పరిష్కారంవుండాలని భద్రతామండలి ప్రధాన కార్యదర్శి వాల్డ్హీమ్ అమ్మాన్‌లో జోర్డాన్ రాజు హుస్సేన్ తెలిపారు.

నిన్న దేశాలతో పర్యటిస్తూ నిన్న జోర్డాన్‌రాజు రాజధాని అమ్మాన్‌కు చేరుకున్న వాల్డ్హీమ్‌ను హుస్సేన్ కలుసుకుని సమస్యపై తమ దేశ వైఖరిని వివరించారు.

ఈ చర్చలపై ఎటువంటి అధికార ప్రకటన వెలువడలేదు. వాల్డ్హీమ్ మాత్రం యీ రోజు ఇజ్రాయిల్ వెళుతున్నారు.

సావెటోలో వేలాది విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

జోహన్స్‌బర్గ్, ఫిబ్రవరి 10

పరీక్షలను బహిష్కరించి నిరసన ప్రదర్శనలు జరుపుతున్న వేలాది నాన్ వైట్ విద్యార్థులపై దక్షిణాఫ్రికా పోలీసులు నిన్న బాష్పవాయువు ప్రయోగించారు.

విద్యార్థి ఉద్యమ కేంద్రమయిన అన్నార్డ్ స్కూల్‌వద్ద వికరమైన ఘర్షణ జరిగింది. 2 వేల మందిపై పోలీసులు విరుచుకుపడి చెదరగొట్టగా విద్యార్థులు విడిచిపెట్టు దిగిచి, విముక్తి గీతాలు ఆలపించారు

మిగిన పాఠశాలలవద్ద శ్వేతజాతి భద్రతా పార్యాంగాలను నిరసిస్తూ విద్యార్థులు తమ పుస్తకాలను దగ్ధంచేశారు. ఎర్రకుట దగ్గరపడుతూండగా సావెటోలో పరిస్థితి ఉద్రిక్తమయింది. గత నాలుగునెలలుగా ఎన్నడూ లేనంతటి ఉధృత నిరసన ప్రదర్శనలు ప్రారంభ మయాయి.

'వ్యక్తిగత స్వేచ్ఛల' రక్షణకు నిర్భయంగా ఓట్ చేయండి: శ్రీమొరార్జీ విజ్ఞప్తి

తిరుపతి, ఫిబ్రవరి 10

ప్రజాస్వామ్యం, వ్యక్తిగత స్వేచ్ఛల రక్షణకై నిర్భయంగా ఓటు చేయాలని జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ మొరార్జీ దేశాయ్, ప్రజా తంత్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్ రామ్ విజ్ఞప్తి చేశారు

నిన్న యిక్కడ బహిరంగ సభలో వారిద్దరూ సంయుక్తంగా ఒరిస్సా ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.

జనతాపార్టీ అధికారంలోకొస్తేదేశ వంక్షేమానికి పాటుపడుతుందని, లేకపోతే "మేం గద్దెదిగుతాం" అని శ్రీ మొరార్జీ అన్నారు. ఎన్నికలకు ముందు కాంతియుతంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. శ్రీమతి గాంధీపై వ్యక్తిగత కక్ష తనకు లేదన్నారు. తాము అధికారంలోకొస్తే ప్రత్యర్థులపై పగ సాధించబోమన్నారు కేంద్రాన్ని పటిష్టం చేయాలన్న ప్రధాని పిలుపును ప్రస్తావిస్తూ "రాష్ట్రాలు బలంగా లేకపోతే కేంద్రమెలా బలపడుతుంది?" అని ప్రశ్నించారు.

పార్టీకి, ప్రభుత్వానికి రాజీనామా ఇచ్చేముందు అత్యవసర పరిస్థితి ఎత్తివేయాలని కోరానని, ఆ విషయం హోంశాఖను కోరగలనని శ్రీమతి గాంధి సమాధానమిచ్చారని జగ్‌జీవన్‌రామ్ అన్నారు. "హోంమంత్రి పిసాట్సులు అమెరికాలందాయనీ అత్యవసరపరిస్థితి ఎత్తివేయడానికి అమెరికాలు తీసుకుంటుందనీ ఆశిస్తాను" అన్నారు.

20 అంశాల కార్యక్రమాన్ని పూర్తిగా అమలుచేయదలేనని, శ్రీమతి గాంధి మిన్నుపొందడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తప్పుడు లెక్కలు చూపిస్తున్నాయనీ వెల్లడించారు.

రాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ బిజూ పట్నాయక్ సభకు అధ్యక్షత వహించారు.

మా సభల్లో, ప్రదర్శనల్లో చివరికి ఇందిరా వ్యతిరేక నినాదాలు కూడా చేయవద్దని మా కార్యకర్తలను కోరానని శ్రీ మొరార్జీ ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

తిరువనంతపురం, ఫిబ్రవరి 10

చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ టి.స్వామినాథన్ ఈనెల 16న తిరువనంతపురాన్ని సందర్శిస్తారు.

ఆ మరుసటి రోజు ఆయన మద్రాసు వెళతారు.

భారీ పరిశ్రమలు, ప్రభుత్వరంగానికి జనతాపార్టీ వ్యతిరేకత

వ్యవసాయార్థికవ్యవస్థకు ప్రాధాన్యతనిస్తామని శ్రీ చరణ్ సింగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

వ్యవసాయార్థిక వ్యవస్థ సత్వర ప్రగతి, పారిశ్రామికార్థిక వ్యవస్థ పునర్వ్యవస్థీకరణకు జనతాపార్టీ ప్రాధాన్యత నిస్తుందని బి ఎల్. డి నాయకుడు శ్రీ చరణ్‌సింగ్ నేడిక్కడ చెప్పారు.

మూడింట ఒకవంతు బడ్జెట్ వ్యవసాయం, వీటిపాలనల. వరదనిరోధానికే కేటాయిస్తామని అన్నారు. ప్రస్తుతం భారీ పరిశ్రమలకు బడ్జెట్‌లో ప్రధాన భాగం వెళ్తోంది ఈ ఎదారాన్ని తలకిందులు చేస్తామన్నారు. వ్యవసాయమే తలాధిక ప్రాధాన్యతనిచ్చి ఆర్థిక వ్యవస్థలోకి జనతా పార్టీని విశ్వాస ముందన్నారు

భారీ పరిశ్రమలవల్ల ఆర్థిక కేంద్రీకరణ, నిరుద్యోగం ఇతర సమస్యలు వచ్చాయన్నారు గృహ పరిశ్రమలు చిన్న పరిశ్రమలకు తాము కొత్త ఒరవడి పెడతామన్నారు. దీనివల్ల మన్యకరం రైతులకు ఉపాధికలిగిస్తుందన్నారు.

పూర్తిగా అవసరమయిన చోట తన్ప ప్రభుత్వరంగం విస్తరణను తమ పార్టీ అనుమతించదని ఆయన స్పష్టం చేశారు

టెక్స్‌టైల్ మిల్లులను (పోత్సహించడం స్వాతంత్ర్యానంతరం దేశం చేసిన పొరపాటన్నారు. చేనేత పరిశ్రమను అభివృద్ధి చేసి వుండాల్సిందని పేర్కొన్నారు తమ పార్టీ గాంధేయ సోషలిజాన్ని విశ్వసిస్తుందనీ అధికార పార్టీ సోషలిజానికి దీనికీ తేడా ఉందనీ అన్నారు.

మొత్తం 542 లోక్‌సభ స్థానాలలో 500 సీట్లకు జనతాపార్టీ పోటీచేస్తుందన్నారు.

తెలుగులో బాపు బాలలరామాయణం

హైదరాబాద్, ఫిబ్రవరి 10

ఇంగ్లీషు, ఫ్రెంచి. స్పానిష్ భాషలలో 10 వేల కాపీలు యితర దేశాలకు ఎగుమతి అయిన బాపు బొమ్మల రామాయణాన్ని తెలుగులో కూడా ప్రచురించారు.

ప్రఖ్యాత చిత్రకారుడు బాపు చిత్రాలు, ప్రఖ్యాత రచయిత ముళ్ళపూడి వెంకటరమణ వ్యాఖ్యానంతో యీ పుస్తకాన్ని సాంస్కృతి ఇంటర్నేషనల్ సంస్థ వారు ప్రచురించారు

ఈ పుస్తకాన్ని యీ రోజు జరిగిన మహాసభలో విడుదలచేస్తున్నట్లు ప్రచురణ సంస్థ తరపున శ్రీ యం. ఎస్. రావు నేడిక్కడ పత్రికాగోష్ఠిలో తెలిపారు.

ఇతర యూరోపియన్ భాషలతో పాటుగా హిందీ, ఉర్దూ తదితర భారతీయ భాషలలో కూడా యీ పుస్తకాన్ని ప్రచురించాలని కృషి చేస్తున్నట్లు శ్రీ రావు తెలిపారు.

విదేశాలకు ఎగుమతి అయిన బాపు బొమ్మల రామాయణానికి ప్రత్యేకత. అది యితరదేశాలకు చెందిన బాలలకు విద్యాబోధన సామాగ్రిగా తయారుచేయడం ఒక పెద్దపని పుస్తకంలోదాదాపు 25 నిమిషాల పాటు నడిచే 72 (పేమణుగల 35 ఎం ఎం. కలర్ఫిలిం, దానికిఅనుగుణంగా రామాయణ గాథను వివరించే 60 కి సెట్ మాదర్ఫుంబాబు పేపర్లో శ్రీ చిట్టిబాబు గ్రాఫ్యానందకరమైన సంగీతాన్ని సమకూర్చారు.

ఈ సెట్ సహాయంతో అమెరికా పాఠశాలలో ఒకటిముండి నాలుగు తరగతుల పిల్లలకు రామాయణ గాథను అందుబాటులోకి, అర్థమయ్యేటట్లు చెప్పవచ్చును.

తెలుగులో ఈ పుస్తకం వెల 15 రూపాయలు వుంటుంది తెలుగు బాలలకు అందించాలనే ధ్యేయంతోనే ఎటువంటి లాభాలను ఆశించటంలేదని శ్రీ రావు అన్నారు. చిత్రకారోష్ఠిలో రచయిత ముళ్ళపూడి, సర్వోదయ అధినేత శ్రీ రామమోహన్‌రావులు కూడ పాల్గొన్నారు.

విమాన ప్రమాదంలో జోర్డాన్ రాణి మృతి

టెల్‌అవీవ్, ఫిబ్రవరి 10

జోర్డాన్ రాణి అలియ నిన్న విమాన ప్రమాదంలో మరణించిందని రాజు హుస్సేన్ టెలివిజన్‌లో ప్రకటించారు.

దక్షిణ జోర్డాన్ పట్టణంలో వర్షంలోంచి తిరిగి వస్తున్న రాణితోపాటు యితర ప్రయాణీకులందరూ కూడ మరణించారు. వాతావరణం సరిగా లేనందుకు ప్రమాదం జరిగింది.

జోర్డాన్‌రాజు మూడవ భార్య అయిన అలియ వయస్సు 28 సంవత్సరాలే కైరోలో జన్మించింది. నాలుగు సంవత్సరాల క్రితమే పెళ్ళి చేసుకున్నది జోర్డాన్ రాజు వయస్సు 41 సంవత్సరాలు. వారికిద్దరు పిల్లలు వున్నారు.

ప్రమాదంలో మరణించినవారిలో జోర్డాన్ ఆర్థికమంత్రి మహమ్మద్ అల్ జజీర్ కూడ వున్నారు.

జునాగఢ్, ఫిబ్రవరి 10

కుటియానా సారా విషాద ఘటనలో మరణించిన వారి సంఖ్య 8కు పెరిగిందని నిన్న యిక్కడ పోలీసులు తెలిపారు.

కుటియానా సమీపంలోని రంగ్నా గ్రామంలో ఒకరు మరణించారు.

కాంగ్రెస్ పార్టీకి శ్రీమూర్తిరాజు రాజీనామా

హైదరాబాదు, ఫిబ్రవరి 10

మాజీ మంత్రి శ్రీ మూర్తిరాజు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు నేడిక్కడ ప్రకటించారు

శ్రీ మూర్తిరాజు ఎలమంచిలి గోదావరిజిల్లా ఉంగటూరు నియోజకవర్గంనుండి శాసన సభకు ఎన్నికయ్యారు.

ప్రస్తుతానికి ఇండిపెండెంట్‌గా కొనసాగుతున్నానని ఆయన తన రాజీనామా ప్రకటనలో తెలిపారు.

అనుచరులు కాంగ్రెసు రాజకీయాలలో, మురా తగాదాలు, కులతత్వాలకు ప్రాధాన్యత కొనసాగుతున్న దృష్ట్యా తాను రాజీనామా చేస్తున్నట్లు శ్రీ మూర్తిరాజు వెల్లడించారు [వి. వి.]

ప్రధానికి కర్నూలు ముస్లింల తోడ్పాటు

కర్నూలు, ఫిబ్రవరి 10

శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వాన్ని కర్నూలు పట్టణంలోని ముస్లింలు గట్టిగా బలపరుస్తారని శ్రీ కె. అబ్దుల్ సలాం ఖాన్ అనే ఆయన ప్రకటించారు

కర్నూలు లోక్‌సభ స్థానానికి శ్రీ విజయభాస్కరరెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపిక చేయడంపట్ల ఆయన హర్షవ్యక్తం చేశారు.

అనంతపురంలో 3వరోజు నిరాహారదీక్ష కొనసాగింపు

అనంతపురం, ఫిబ్రవరి 10

అనంతపురం జిల్లాలో నాలుగేళ్ల క్రితం మూసివున్న కడపటి పరిస్థితులను సమీక్షించి దానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ యిక్కడ నేడు 3వ రోజు నిరాహారదీక్ష కొనసాగించారు.

జిల్లా వ్యవసాయ కార్మికసంఘం నాయకులు శ్రీ పూలకుంట సంజీవులు నాయకత్వాన 9 మంది నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

ఈనెల 8 న తాడిపత్రిలో యువజన సమాఖ్య నాయకులు శ్రీ వి. వరదన్న, శ్రీ జి. ఓబులపతి నాయకత్వాన ప్రారంభమైన నిరాహార దీక్షలో 11 మంది పాల్గొన్నారు.

9 న తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ జి నాగన్న నాయకత్వాన కొనసాగిన యీ నిరాహార దీక్షలో శ్రీ వి. రంగారెడ్డి మరో 8 మంది పాల్గొన్నారు

10 వ తేదీన శ్రీయుతులు టి. రామాంజనేయులు, వి. పెద్దారెడ్డి, వి పెద్దవరదన్న నాయకత్వాన కొనసాగిన యీ నిరాహార దీక్షలో 18 మంది పాల్గొన్నారు.

కొద్దిమంది పోతే పెద్ద నష్టం కాదు

—ముసలయ్య

హైదరాబాదు, ఫిబ్రవరి 10

కాంగ్రెసు పార్టీ నుండి కొద్దిమంది వ్యక్తులు వెళ్ళిపోతే పెద్ద నష్టమేమీ కాదని పి. సి. సి. అధ్యక్షులు శ్రీ జాదేవల్లి ముసలయ్య అన్నారు

రాష్ట్రంలో కాంగ్రెసుకు కొందరు రాజీనామాపై ఆయన నిన్న వ్యాఖ్యానించారు. పార్టీని వదిలి వెళ్తున్నవారు కాంగ్రెసువల్ల తమకు వచ్చిన స్థానాలు కూడా వదులుకోవాల్సి ఉంటుందన్నారు.

దుష్ట రాజకీయ లక్ష్యాలతో తిరుగుతున్న నాయకమ్మన్యులకు అమ్ముడుపోయే పరుటులుగా రాష్ట్రంలోని హరిజనులు, బలహీన వర్గాలు లేరని హేళనచేశారు.

అదిలాబాద్‌లో ఇండిపెండెంట్

అదిలాబాద్, ఫిబ్రవరి 10

అదిలాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంనుండి ఇండిపెండెంట్‌గా పోటీచేస్తున్న యువకుడు శ్రీ జి. ప్రభాకరావు ఇలా ప్రకటించారు:

"శ్రీమతి గాంధీ విధానాలకు నేను వ్యతిరేకం కానేకాను. 20 అంశాల కార్యక్రమాన్ని పూర్తిగా అమలుచేస్తున్నాను, బలపరుస్తున్నాను.

కానీ అదిలాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంనుండి పోటీచేయటానికి, ఎప్పుడూ పెట్టుబడిదారీ వ్యవస్థనే బలపరచిన పూర్వరిలిస్టుకు టికెట్ ఇవ్వడం చూసి విస్తుపోయాను. కనుక ఈ నియోజకవర్గంలోని బలహీనవర్గాల ప్రయోజనాలదృష్ట్యా ప్రజాస్వామ్యం, సోషలిజం, సెక్యులరిజాలను రక్షించేందుకు ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నాను అంటే నేను ఇందిరాగాంధీ వ్యతిరేకినని అర్థంకాదు.

పార్టీలకు కంపెనీ విరాళాలపై నిషేధం కొనసాగింపు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 10

రాజకీయ పార్టీలకు కంపెనీలు విరాళాలివ్వడంపై వున్న నిషేధం కొనసాగుతుందని అధికార పత్రికా ప్రకటన స్పష్టీకరించింది.

నిషేధాన్ని సవరించడానికి వీలుకల్పించే కంపెనీ(సవరణ)బిల్లు శుక్రవారం లోక్‌సభ రద్దువల్ల అదివట్టం గానుండా నిలిచిపోయిందని ఆ ప్రకటన తెలిపింది.

రాజకీయపార్టీలకు లేక రాజకీయప్రయోజనాలకు కంపెనీలు నిధులు సమకూర్చడానికాను అచ్చితమయిన న్యాయసంబంధమైన విషయాలకు సంబంధించి కొన్ని సందేహాలున్న విషయం కంపెనీ లాబీర్ల దృష్టికి తేలిందని ప్రకటన పేర్కొంది.

అందువల్ల, 1956 కంపెనీల చట్టం సెక్షన్ 293 (ఎ) క్రింద ఏ రాజకీయపార్టీకి గాని లేక ఏ రాజకీయ ప్రయోజనాలకైనా గాని, ఏ వ్యక్తికిగాని లేక సంస్థకు గాని కంపెనీలు విరాళాలివ్వడంపై నిషేధం వున్నట్లు అది స్పష్టీకరించింది.

అరుణ్ కుమార్ మైత్రా ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 10

కాంగ్రెసు అభ్యర్థులందరూ ముఖ్యంగా వెనుకబడిన, షెడ్యూల్డ్ వర్గాలకు చెందిన రాంగెనీ అభ్యర్థులంతా లోక్ సభ ఎన్నికల్లో గెలవటానికి కాంగ్రెసు తరపున చర్యలు తీసుకోవడం జరుగుతుందని పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అరుణ్ కుమార్ మైత్రా నిన్న ఒక ప్రకటనలో తెలిపారు.

ఎన్నికల హామీల్ని త్వరలోనే రూపొందించబడ్డాయని, ఒక్కొక్క జిల్లాను ఒక్కొక్క మంత్రి పర్యవేక్షణకు పంపి వేయడం జరుగుతుందని అయనపలేకరులతో అన్నారు.

కాశ్మీర్‌లోని మంచు ప్రాంతాల్లో బ్యాలెట్ పేపర్ల సరఫరాకు హెలికాప్టర్లు

శ్రీనగర్, ఫిబ్రవరి 10

వచ్చే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా జమ్మూ - కాశ్మీర్‌లోని గురెజ్, కార్గా మంచు ప్రాంతాలకు బ్యాలెట్ పేపర్లు తీసుకెళ్ళడానికి రెండు హెలికాప్టర్లను వినియోగిస్తారు. 2 వేల మంది ఓటర్లువున్న ఆ ప్రాంతాలకు సరైన రవాణా సౌకర్యాలు లేవు

కాశ్మీర్ డివిజన్ డిప్యూటీ చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ శ్రీ కేవీఫట్ పై విషయం తెలిపారు. ఓటరు ఏ ప్రాంతంలో అయినాసరే రెండు కిలోమీటర్ల కంటే ఎక్కువ నడవకపోవడానికి అవసరంలేని విధంగా రాష్ట్రంలో పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

రాష్ట్రంలోని నాలుగు (రాంముల్లా, శ్రీనగర్, అనంతనాగ్, లడక్) లోక్ సభ నియోజక వర్గాలలో 1951 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. 1971 ఎన్నికల్లో వీటి సంఖ్య 1703 మాత్రమే.

బారాముల్లా నియోజకవర్గంలో 0 3. శ్రీనగర్‌లో 657 అనంతనాగ్‌లో 648, లడక్‌లో 403 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు.

బారాముల్లా, శ్రీనగర్, అనంతనాగ్, లడక్‌ల డిప్యూటీ కమిషనర్లు రిటర్నింగ్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తారు.

ఎన్నికల రోజున కాశ్మీర్ ప్రభుత్వ కార్యాలయాలు చెందిన వందలాది మంది అధికారులు, ఉద్యోగులు సర్వీసును వినియోగించుకోవడం జరుగుతుందని శ్రీ భట్ తెలిపారు.

సిక్కింలో

గాంగ్‌టక్, ఫిబ్రవరి 10

సిక్కిం పౌరులు పార్లమెంటు ఎన్నికల్లో పాల్గొనకోవడం ఇదే ప్రథమం. రాష్ట్రంలో మొత్తం లక్ష పాతిక వేల మంది ఓటర్లు వున్నారు. రాష్ట్రమంతటికీ ఒకే ఒక లోక్‌సభ స్థానం ఉంది.

మార్చి 16,19 తేదీలలో పోలింగ్ జరుగుతుంది. మొత్తం 151 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. మార్చి 20 వ తేదీన గాంగ్‌టక్‌లో ఓట్ల లెక్కింపుతారు. ఓటు చేయడానికి పౌరులు మూడు కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం నడవనవసరంలేని విధంగా పోలింగ్ బూతులు ఏర్పాటు చేస్తున్నారు.

ఖమ్మం జిల్లాలో జనతా పార్టీ

ఖమ్మం, ఫిబ్రవరి 10

ఖమ్మం జిల్లాలో డాక్టర్ ఉపేంద్ర రావు అధ్యక్షతన జనతాపార్టీ ఏర్పాటు అయింది రాష్ట్ర జనతా పార్టీ ఉప కార్యదర్శి శ్రీమతి లక్ష్మీకాంతమ్మ తెలియచేశారు.

జిల్లా పార్టీ ఉపాధ్యక్షులుగా జయరాజ్, పి. వెంకటేశ్వరరావులు, కార్యదర్శులు శ్రీ జి. సుబ్బారెడ్డి, డి. కోటేశ్వరరావు, జి. రామోజీరెడ్డి, కోశాధికారిగా శ్రీ యం. నరసింహారావు ఎన్నుకున్నట్లు శ్రీమతి లక్ష్మీకాంతమ్మ అన్నారు.

UPSC Advt. No. 7

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS.

1. One Curator (Zoology), Natural History Museum, Deptt of Sc & Tech. *(Post temp, likely to continue indef).* Pay Rs. 1100-50-1600 Age Not exceeding 40 yrs EQ (i) Master's deg in Zoology or eqv (ii) Deg or Dip in Museology with 5 yrs exp of working in a Museum of Natural History or a Genl Museum with a section of Natural History *Or* 7 yrs exp of working in a Museum of Natural History or a Genl Museum with a section of Natural History (iii) Exp of field work in respect of collection & preservation of zoological material. Ability to conduct field trips.
2 One Dy Dir (Storage & Research), Agri & Irrig Min *(Post temp likely to continue) (Resvd for ST)* Pay Rs. 1100-50-1600 Age Not exceeding 50 yrs EQ (A) (i) Master's deg in Agri or Master s deg in Chemistry or Zoology or Botany or eqv (ii) About 5 yrs exp in storage of foodgrains, maintenance of stocks or in the exam, inspection & analysis of foodgrains, in Govt deptt or commrcl houses of repute *OR* (B) (i) Deg in Agri or Deg in Sc with Chemistry or Biology or Zoology or Botany as a subject or eqv. (ii) About 7 yrs exp in storage of foodgrains, maintenance of stocks or in the exam, inspection & analysis of foodgrains in Govt deptts or commrcl houses of repute
3 Two Asstt Dirs (Grade I) (Electrical), SIDO, Industry Min. *(Posts temp, likely to continue indef) (1 post resvd for SC)* Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Not exceeding 35 yrs. EQ Deg in Elect Engg or eqv.
4 Two Research Offcrs (Entomology), National Instt of Communicable Diseases, Delhi, DGHS *(Posts temp, likely to continue on yly basis) (1 post resvd for SC)* Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Not exceeding 35 yrs. EQ (i) M Sc deg in Zoology with Entomology or eqv (ii) 3 yrs exp in teaching and/or res and/or control in the field of Medical Entomology or Malaniology or Filariology
5 One Sr Research Offcr (Jr Cl I) (Timber Engg Branch), Forest Res Instt & Colleges Dehra Dun, Agri & Irrig Min *(Post temp, likely to continue indef)* Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Not exceeding 35 yrs. EQ Deg in Civil Engg or eqv
6 One Fodder Agronomist, Regional Station on Forage Production & Demonstration, Dhamrod, Agri & Irrig Min *(Post temp, likely to continue on yr to yr basis) (Resvd for SC failing for ST & failing both unresvd)* Pay. Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Not exceeding 30 yrs EQ Deg in Agri followed by post grad deg in Agri (Agronomy) or eqv 3 yrs exp of work in Agronomy, pref in Forage Crops as evidenced by published papers
7. Five Drillers Incharge, Central Ground Water Board, Faridabad *(Posts temp, likely to continue indef) (1 post each resvd for SC & ST)* Pay Rs 650-30-740-35-810-EB-35-880

చింతపల్లిలో కాఫీ పరిశోధన కేంద్రం

బృహత్తర పథకానికి కాఫీబోర్డు ఆమోదం

(విశాలాంధ్ర విలేకరి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 10

చింతపల్లిలో కాఫీ పరిశోధన కేంద్రం స్థాపనతో బృహత్తర పథకాన్ని కాఫీ బోర్డు ఆమోదించింది.

ఆరంభపు మొదటిదశలో రు. 40 లక్షలు వ్యయమవుతాయి. వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి.

19వ మార్చి ఆదివారంలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పరిశోధన కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

కాఫీ బోర్డు ప్రముఖులు, దేశంలో నాన్ ట్రెడిషనల్ ప్రాంతాల కాఫీ అభివృద్ధి ఇన్‌చార్జి అయిన శ్రీ పి. కె. రామయ్య, నాన్ ట్రెడిషనల్ ప్రాంతాల ప్రత్యేకాధికారి శ్రీ కె. ఆర్. ఆళగోజిలాలు రాష్ట్రపభుత్వాధికారులతో హైదరాబాద్‌లో వరుసగా జరిపిన మంతనాలతో చింతపల్లి పరిశోధన కేంద్ర స్థాపన, నాన్ ట్రెడిషనల్ ప్రాంతాల కాఫీ విస్తరణ అంశాలను చర్చించారు.

శ్రీ పి. కె. రామయ్య ఇక్కడ విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో యింకా ఇలా తెలిపారు:

అనంతగిరి, అరకు, మాచ్‌ఖండ్, చింతపల్లి కాఫీ పండిస్తున్న ప్రాంతాలలో పై అధికారులతో జరిపిన బృందం సర్వేచేసింది. గిరిజనులకు కాఫీబోర్డు యిచ్చిన సాంకేతిక సహకారం వారు గైకొన్నట్లయితే పని బాగా కన్పించాయి. అయితే, అనువైన వర్షపాతాలిచ్చే కొండప్రాంతాలలో కాఫీ పంట విస్తరణకు విస్తృత స్థాయిలోగల అవకాశాలను పరిశీలించాము.

కాఫీబోర్డు, ప్రభుత్వ ఏజెన్సీలు వేరు వేరుగా నిర్వహించిన సర్వేలలో - ఆంధ్రప్రదేశ్ గిరిజనులు నివసించే కొండ ప్రాంతాలలో 40 001 ఎకరాలలో కాఫీ పంట విస్తరణకు అనుకూలంగా ఉన్నట్లు వెల్లడైంది. ఆరవ పంచవర్ష ప్రణాళికాంతానికి ఎక్కువ విస్తీర్ణం కాఫీ పంటకింద వస్తుందని ఆశిస్తున్నాము.

కాఫీపంట సహజ సిద్ధమైన కర్ణాటక, తమిళనాడు, కేరళ ప్రాంతాలకు ఆంధ్రప్రదేశ్‌లో నాన్ ట్రెడిషనల్ ప్రాంతాలు ఏ విధంగానూ తీసిపోవని డా॥ పి. కె. రామయ్య పత్రికాప్రకటనలో పేర్కొన్నారు.

ప్రస్తుతం శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి ఏజెన్సీ ప్రాంతాలలో 1 వేల ఎకరాలలో కాఫీ పండిస్తున్నారు.

ఇది ఇలా వుండగా పోయెట్ యూనియన్ ఆఫ్ భారతదేశం 1 వందల టన్నుల గ్రీన్ కాఫీ, 300 టన్నుల ఇన్‌స్టెంట్ కాఫీ సరఫరా చేయాల్సి వుంది.

తెలంగాణా సాయుధ పోరాట యోధుడు శ్రీ భూపతి హనుమంతు కన్నుమూత

నల్గొండ, ఫిబ్రవరి 9

తెలంగాణా సాయుధపోరాటకాలంనుండి కమ్యూనిస్టుపార్టీలో పనిచేసి ప్రజలకు సేవచేసిన శ్రీ భూపతి హనుమంతు హఠాత్తుగా తనెల 3వ తేదీన మధ్యాహ్నం 1 గంటలకు నల్గొండలో మృతిచెందాడు.

వారి భౌతిక కాయాన్ని అదే రోజు వారి సొంత గ్రామమైన కదపర్తికి చేర్చి పార్టీ జెండాలతో దాదాపు 3000 మంది ప్రజలు ఊరేగింపుతో వెళ్ళి దహనం చేశారు. వారి మరణం నల్లగొండ తాలూకా పార్టీ ఉద్యమానికి, నకిరేకల్లు ప్రాంతపు ప్రజలకు చాలా విచారం కలిగించింది అయిన మరణవార్త వినగానే శ్రీ బి. దర్మభిక్షం రాష్ట్ర గీతవనివారల సంఘం అధ్యక్షులు, శ్రీ మహమ్మద్ అమ్జాద్ ఖాన్ (జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు), శ్రీ ఆర్. అచారి (తాలూకా పార్టీ నాయకులు) అక్కడికి వెళ్ళారు

జిలా వార్త తరపున శ్రీ బి. ధర్మభిక్షం భూపతి హనుమంతుకు జోహార్లర్పిస్తూ ఆయన మరణానికి సంతాపం వెలిబుచ్చుతూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు.

తాలూకా పార్టీ సంతాపం

తెలంగాణా సాయుధ పోరాట కాలం నుండి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలలో పని చేస్తూ కదపర్తి గ్రామ ప్రజలకు, నకిరేకల్లు ప్రాంతంకమ్యూనిస్టుఉద్యమాలకు ఎనలేని సేవచేసిన శ్రీ భూపతి హనుమంతు చుట్టూ నల్గొండ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మెంటు రామచంద్రారెడ్డి తీవ్ర సంతాపం ప్రకటిస్తూ వారికుటుంబానికి తీవ్ర సానుభూతిని తెలిపారు.

శిస్తుల వసూళ్ళలో నిర్బంధాలు; అధికారుల దురుసుతనం

విజయనగరం తాలూకా సబ్‌కలెక్టరుకు రైతుసంఘం తరపున మెమోరాండం

విజయనగరం, ఫిబ్రవరి 11

విజయనగరం తాలూకా రైతు సంఘం కార్యదర్శి శ్రీ ఎస. నారాయణరావు నాయకత్వాన విజయనగరం సబ్-కలెక్టర్ దురారి కె. మురళీతాతాపురం జగ్గాపురం గ్రామరైతాంగం పక్షాన ఒక మెమోరాండం యిచ్చారు.

శిస్తు వసూళ్ళలో అధికారులు దురుసుగా ప్రవర్తించడం, గ్రామ హెడ్‌మన్ ఆకస్మికంగా అనేక విధానాలలోనూ పంపుకొన్న పిటిషన్లపై దర్యాప్తు జరగని కష్టము. పంటలు కోయుట స్థితిని మెమోరాండంలో వివరించడం జరిగింది తరువాత తెలుపుతూ ఎంకన్నపాలెం గ్రామస్థులు, ఆరు-టికి అరం తృప్తి పరిస్థితులుండే తరుణ తెలుపుతూ వీరందరి సబ్ కలెక్టరు చెప్పారు ఈ రాయదారి వర్గంగా తాలూకా కమ్యూనిస్టు నాయకులు, ప్రెస్ యూనియన్ కార్యదర్శి శ్రీ మొకర అప్పారావు గ్రామ సర్పంచ్ శ్రీ కొండపల్లి అప్పలనాయుడు, గ్రామ యువజన సమాఖ్య కార్యకర్త శ్రీ కొం. సన్యాసన్నదు వున్నారు

శిస్తులవసూళ్ళలో నిర్బంధం, నిరంకుశ ధోరణి

"అనావృష్టివల్ల, అతివృష్టివల్ల పంటలు పూర్తిగా దెబ్బతిని ఉన్నప్పటికీ-శిస్తుల వసూళ్ళ చాలా తీవ్రస్థాయిలో జరిపిస్తున్నారు. గ్రామములో వున్న 310 యకరాలలోల్లలో 200 ఎకరాలలో పంట పూర్తిగా దెబ్బతిన్నది.

70 ఎకరాలలో పావలాపంటకు తక్కువే పండింది. 40 ఎకరాలలో అరకాలు పంట పండి వుంటుంది.

300 ఎకరాల మెట్ట భూమిలో పంట సరయిన పంటలు యివ్వలేదు చేడుగడ్డి, గోగు, దిగుబడి లేదు పూర్తి చోటి పండనేలేదు ఈ స్థితిలో ఉన్న మా గ్రామంలో - రెవిన్యూ అధికారులు - డిమాండు నోటీసులైనా లేకుండా పన్నులు పాటించమంటూ రైతాంగాన్ని అకస్మాత్తుగా ఎదురుగా వచ్చి అడిగిస్తున్నారు. అందుకు గ్రామ రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్నది.

ఈ విషయాలు జిల్లా రాష్ట్ర అధికారులకు తెలియాలి. అని మొన్న జగ్గాపురం శ్రీరామ జయంతి గ్రంథాలయం వద్ద జరిగిన రైతుల సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఈ సమావేశం గ్రామ రైతు సంఘ కన్వీనరు శ్రీ కె. బంగారు నాయుడు ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ శ్రీ కొండపల్లి అప్పలనాయుడు ఉపసర్పంచ్ శ్రీ బొత్స చంద్రనాయుడు అనేకమంది గ్రామ రైతాంగం హాజరైనారు.

జప్తులు విరమించాలి శ్రీ తహారి సత్యనారాయణ విజ్ఞప్తి

గుడివాడ, ఫిబ్రవరి 11

రైతులు శిస్తులు చెల్లించడానికి వ్యవధి పున్న కృష్ణాజిల్లాలో రెవిన్యూ అధికారులు జప్తులు జరుపుతున్నారని, కొందరపాటు చర్యలు విరమించాలని గుడివాడ శాసనసభ్యులు శ్రీ తహారి సత్యనారాయణ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఆ ప్రకటనలో ఇంకా యిలా పేర్కొన్నారు

తుపాను వలన ఎక్కువ రైతులు నష్టపోయారు. ఈ సమయంనుండి కోలుకోక ముందే, ఇంకా శిస్తులు కట్టడానికి వ్యవధి వున్నప్పటికీ, కృష్ణాజిల్లాలో రెవిన్యూ అధికారులు గ్రామాలకు వెళ్ళి రైతులపై నిర్దయగా జప్తు కార్యక్రమం జరిపించడం, ప్రజలను భీభత్సం చేయడం చాలా అన్యాయం.

ఈ పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తీసుకొనివెళ్ళి, శిస్తు చెల్లింపులు వాయిదా ఇప్పించాల్సిందిగను రెమిషన్ అడగాలని అందరు అర్థిస్తుంటే వుండేలాగు కోరడం జరిగింది.

కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు చేయించుకొన్న వారికి రుణాలు మంజూరు చేయాలనికూడా కోరడం జరిగింది.

ప్రభుత్వం ఈ విజ్ఞప్తులనుని తక్షణమే ఉత్తర్వులను జారీ చేయగలదని హామీ యివ్వడం జరిగింది.

ఈరోగా రెవిన్యూ అధికారులు రైతులపై ఎటి కొందరపాటు చర్యలు తీసుకొనకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను.

"బాలయోగి తీర్థం"లో ఒకరోజు తిరణాల కోసం.... కాల్వ నీడకోసం.... నిరుపేదలకు నిలువ నీడ లేకుండా చేసిన నిరంకుశాధికార్లు

(విశాలాంధ్ర విలేకరి)

ముమ్మిడివరం, ఫిబ్రవరి 11

తూర్పు గోదావరిజిల్లా ముమ్మిడివరంలో రోడ్డు ప్రక్కగావున్న ఖాళీస్థలంలో 21 సంవత్సరాలుగా నివసిస్తున్న యిళ్ళను శేషలం "బాలయోగి తీర్థం" పేరుతో ఒకరోజు జరిగే ఉత్సవంకోసం వచ్చిన కార్లను నిలుపుకొనే పేరుతో పీకించిన దురంతం తెలియవచ్చింది.

ముమ్మిడివరంలో రోడ్డు ప్రక్కగావున్న పాకస్థలాన్ని 21 సంవత్సరాల క్రిందట శ్రీ కమిడి సత్యం అనే హరిజనుడు, మరికొందరు వెనుకబడిన తరగతుల నిరుపేదలు ఆక్రమించి ఎంతో వ్యయప్రయాసల కార్చి ఎల్లాన్ని చదునుచేసి యిళ్ళ కట్టుకొని జీవిస్తున్నారు.

ఈ స్థల ఆక్రమణ ఎలాంటి అభ్యంతరకరంకాదని 1976లోనే పంచాయితీ తీర్మానం చేసింది. పట్టా కోసం ప్రతిపాదనలు కూడా పంపించడమైనది. ఈస్థలం హైస్కూల్ గ్రౌండును ఆనుకొనివున్నందున పాఠశాలకి దాంయోగపడేదానికి వచ్చే యూనిసెఫ్ బస్సులు పోలియో చాలా గ్రౌండులో ఆ రెండు రోజులు నిలుపుకొనేందుకు దారికి అడ్డంగా వుంటాయనే నెపంతో రెవిన్యూ అధికార్లు యీ యిళ్ళ దౌష్ట్యంగా పీకించారు

హైస్కూల్ గ్రౌండ్‌లోనికి వెళ్ళేందుకు రెండు వైపులా పబ్లిక్ రహదార్లు వుండి, ఆ మార్గానికి ఎలాంటి అడ్డంకి లేకపోయినప్పటికీ అధికారులు కనీసం ఒక్కరోజైనా వ్యవధికూడా యివ్వకుండా ఎలాంటి నోటీసులు అందజేయకుండానే యిళ్ళ పీకించారు.

అధికారుల యీ నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ యీ చర్యపై వెంటనే దర్యాప్తు జరిపి, అధికారులను శిక్షించాలని, యిళ్ళ స్థలాలు నిరుపేద ఆక్రమణదార్లకు చెరి అప్పగించి, పురోనిర్మాణానికి తగిన అవకాశం కల్పించాలని కమ్యూనిస్టుపార్టీ, వ్యవసాయ కార్మిక, యువజన సంఘాలు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరాయి.

అత్యవసర సర్వీసుగా ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 10

గోదావరి బ్యారేజి నిర్మాణ ప్రాజెక్టు ఉద్యోగుల సర్వీసును 1971 అంతరంగిక భద్రతా చట్టం, దేశ రక్షణ నిబంధనల కింద అత్యవసర సర్వీసుగా ప్రకటించడమైంది.

అప్పు లభించును

భవనములు, థియేటరులు, షాపులు గోదాములు, మిల్లులు, ఫ్యాక్టరీలు లిమిటెడ్ కంపెనీలు పెద్ద ఇండస్ట్రీలు మొదలగు వాని తనఖాపై సహేతుకమైన షరతులకు వ్యాపారాభివృద్ధికి రు. 10,000 అంతకు మించిన మొత్తానికి ఋణములు లభించును. ఇంగ్లీషులో వ్రాయండి:

Swastik Finance Corporation
292/302-Shanti Nivas
2nd Floor, V. P. Road
Prarthana Samaj
BOMBAY-400004.
Phone: 381131.

నెల్లిమర్లలో ఉచిత నేత్ర చికిత్సా శిబిరం

నెల్లిమర్ల, ఫిబ్రవరి 9

నెల్లిమర్ల లయన్స్ క్లబ్ గతవారం రోజులుగా ఇక్కడ ఇ. యస్. ఐ. ఆస్పత్రిలో నిర్వహిస్తున్న ఉచిత నేత్ర చికిత్సా శిబిరం తనెల 8వ తేదీతో ముగిసింది. ముగింపు ఉత్సవంలో లయన్స్ డిస్ట్రిక్ట్ డిప్యూటీ గవర్నర్ శ్రీ ఎ. ఎస్. రాజా అధ్యక్షత వహించబడుతున్న వారికి కళ్ళ అద్దాలను పంచిపెట్టారు. క్లబ్‌వారు ఉచితంగా వాటిని ఎన్నాళ్లు చేశారు.

సభకు లయన్స్ జోన్ చేయజను శ్రీ అర్. ఎస్. బజోటి అధ్యక్షత వహించారు.

అంతకుముందు లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ వి.డి. మిశ్రా స్వాగతం చెబుతూ శిబిరం నిర్వహణకు సహాయం చేసిన నెల్లిమర్ల జూనియర్ కళాశాల యాజమాన్యానికి, కార్యకర్తలు శ్రీ పి. సాంబశివరాజును ప్రశంసించారు

సోండేపు ఆరోగ్యవరం ఆస్పత్రికి చెందిన నేత్ర వైద్య నిపుణుడు కొవెల్లి ఆయన సతీమణి, వారి ఆస్పత్రి సిబ్బంది శిబిరంలో 200 ఆపరేషన్లు చేశారు వేయిమందికి పరీక్షించి మందులను పంచిపెట్టారు.

కార్యదర్శి శ్రీ పి. వి. కె. సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

టెండరు నోటీసు

పెదముద్దాలి గ్రామ పంచాయతీ

Roc. No. 72/76 Dated 7-2-1977.

కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా పెదముద్దాలి గ్రామ పంచాయతీ ఏరియాలోని పడమర చెరువును అభివృద్ధిచేయుటకు తి. 21-2-1977 వ తేదీ మధ్యాహ్నము 2.30 గంటల వరకు సీలు చేసిన టెండరు స్వీకరించబడును. అదేరోజు 3.00 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరవబడును.

పంచాయితీ వారి అనుమతిపై బట్టి పేమెంట్లు యివ్వబడును.

పని వివరము	ఎస్టిమేటు మొత్తం	టెండరు ధరావతు
పడమట చెరువును అభివృద్ధి చేయుట	రు. 20000/-	రు. 1000/-

ధరావతు ఒక వెయ్యి రూపాయలు మాత్రం.

మిగతా వివరములు ఆఫీసు పని చేయు వేళలందు ఆఫీసులుండి పొందవచ్చును

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
గ్రామ పంచాయితీ,
పెదముద్దాలి.

ఆర్. ఎస్. ఎస్. కు మారుపేరు జనతా యువజన విభాగం : యూత్ కాంగ్రెస్ కార్యవర్గం విమర్శ

తిరుపతి, ఫిబ్రవరి 11

జనతాపార్టీ యువజన విభాగమంటే, విపరీతమైన ఆర్. ఎస్. ఎస్‌కు కొత్త పేరు తప్ప మరేమీకాదనీ, యువకులుదానితోకలవరాదని ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ కార్యవర్గం హెచ్చరించింది.

అధ్యక్షులు శ్రీ కొమ్మినేని శేషగిరిరావు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం మొన్న ఇక్కడ హోటల్ తిరుమలలో జరిగింది.

జనతాపార్టీ, మార్క్సిస్టుపార్టీ యితర "పేట్రియాటిక్" పార్టీలన్నింటిని వోడించాలని ఆంధ్రప్రజలు జూచింది. తెన్నేటి, సంజీవరెడ్డి, తిమ్మారెడ్డి అన్నవున్న. దెంగ్లాయ నాయుడులను ఓడించాలని ప్రతిజ్ఞ తీసుకుంది

18 జిలాల యూత్ కాంగ్రెసు అధ్యక్షులు హాజరయిన ఈ సమావేశం ఎన్నికల ప్రచార కార్యక్రమానికి తుదిరూపమిచ్చింది. శ్రీధరావి నిర్ణయాన్ని హర్షించింది. జగజీవన్‌రామును అండించింది.

ముఖ్యమంత్రితో భేటీ

నెల్లూరునుండి హైదరాబాదు వెళుతూ విమానాశ్రయంలో ఆగినముఖ్యమంత్రిని జిల్లాకాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెసు నాయకులు కలుసుకున్నారు.

చిత్తూరునుండి పోటీ చేయడానికి పొలకల నర్సింహారెడ్డికి ఇష్టంలేదు. కనుక కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ పి. రాజగోపాలనాయుడును ఎంపిక చేయాలని వారు కోరారు. తాను పరిశీలించగలనని ముఖ్యమంత్రి అన్నారు,

అయితే చిత్తూరు సీటును మాజీ శాసన సభ్యుడు శ్రీ జి. వి. చంద్రశేఖరరెడ్డికి టికెట్ ఇవ్వాలని బ్రహ్మానందరెడ్డి భావిస్తారని కొందరన్నారు.

రాజీనామాలు

ఎన్. పి. చెంగల్రాయనాయుడు ఏడేళ్ళ క్రితం కాంగ్రెసుకు రాజీనామా చేసి నిండా కెట్‌లో చేరారు. రెండేళ్ళ క్రితం కాంగ్రెస్‌లోకి తిరిగి వచ్చారు ప్రస్తుతం ఆయనకు కాంగ్రెస్ టికెట్ నిరాకరించబడింది. తిరిగి కాంగ్రెసుకు రాజీనామా చేశారు.

అనూర కుమారుడు శ్రీ ఎన్. పి. వెంకటేశ్వర చౌదరికూడా ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. చిత్తూరు సీటుకు ఆయనను ఎంపిక చేయకపోవడమే కారణం అయినప్పటికీ పాటు జిల్లాయూత్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పార్థసారథిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీ ఆర్. రాధాకృష్ణ. జిల్లా యూత్ కాంగ్రెస్ కోశాధికారి శ్రీ జి. పాపయ్యనాయుడు, నెల్లూరుకు చెందిన శ్రీ వి. రఘునాథరెడ్డి, శ్రీ ప్రకాశ్ దాసు శ్రీ గంగాధర్ రాజీనామా చేశారు.

జనతాపార్టీని ఇలపరచాలని వీరంతా నిర్ణయించారు. (వి. వి.)

ఇక్కురి గ్రామంలో యువజన సమాఖ్య ఆధ్వర్యాన వేయిమందితో ప్రదర్శన

మునగిరి, ఫిబ్రవరి 9

మునగిరి తాలూకా ఆలేరు సమితి స్థాయి యువజన సమాఖ్య కార్యకర్తల సమావేశం ఇక్కురి గ్రామంలో శ్రీ జి. లక్ష్మీనర్సయ్య అధ్యక్షతన జరిగింది. 15 గ్రామాలనుండి 400 మంది యువజన కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు. శ్రీ కె. వీరారెడ్డి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను వివరించారు.

అనంతరం రాత్రి 7 గంటలకు వేలు మందితో దస్సు వాయిద్యాలతో ప్రదర్శన జరిగింది. యువజన సమాఖ్య పతాకాలను ధరించి ప్రదర్శనలు నినాదాలుచేస్తూ ప్రదర్శన జరిపారు.

అనంతరం శ్రీ సి. హెచ్. రాంచందర్ సింహారెడ్డి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. బహిరంగసభకు 1300 మంది హాజరయ్యారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కె. వీరారెడ్డి మాట్లాడుతూ నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గం నుండి పోటీచేస్తున్న కమ్యూనిస్టుఅభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు.

తాలూకా యువజన సమాఖ్య కన్వీనర్ శ్రీ బి. రామచంద్రయ్య మాట్లాడుతూ యువజన సమాఖ్య నిర్వహించిన పోరాటాలను వివరించారు.

తరువాత తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఏ. చెన్నారెడ్డి ప్రసంగిస్తూ కమ్యూనిస్టుపార్టీ పోరాట పరితంగానే 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ప్రకటించబడిందని అన్నారు.

శ్రీ నరసింహారెడ్డి వందన సమర్పణ చేశారు

సి. డి. ఎ. మొదటి వాయిదాను టీచర్సుకు వెంటనే చెల్లించాలి!

విజయవాడ ఫిబ్రవరి 9

నిర్వంద పాదుపుకింద మినహాయించిన మొత్తములో బకాయిపడ్డ సొమ్ము గత సంవత్సరం చెల్లింపు వలసియుండగా కృష్ణా జిల్లాలోనిన్నవరం, నూజివీడు, కంచికచర్ల, నందిగామ సమితులలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు నేటి వరకు తిరిగి చెల్లింపక పోవుట మిక్కిలి శోచనీయం అట్లే జిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేయు ఉపాధ్యాయులకుకూడా చెల్లించియుండలేదు పథకం ప్రకారం చెల్లింపవలసిన మొదటి వాయిదా సొమ్ములు వెంటనే ఉపాధ్యాయులకు చెల్లింపుకై తగుసత్వర చర్యలు గైకొనవలసిందిగా కేంద్ర రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులను ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ యస్. నాగలింగం ఒక ఎత్తికటనలో కోరారు.

తూ॥గో॥జిల్లా స్వాతంత్ర్య యోధుల సంఘ మహాసభ

అనపర్తి, ఫిబ్రవరి 9

తూర్పు గోదావరి జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల తృతీయ మహాసభ అనపర్తి తాలూకా అనపర్తిలో శ్రీ నూకల వెంకటరత్నం ఇంట్లో యిటీవల జరిగింది.

శ్రీ జి. కొత్త అధ్యక్షత వహించారు. శ్రీయుతులు క్రొవ్విడి లింగరాజు, ఎ. వి. నాగేశ్వరరావు బుర్రా సీతారామశాస్త్రి, మహీధర జగన్మోహనరావు తదితరులు హాజరయ్యారు

స్వాతంత్ర్యయోధుల కుటుంబాల భూమి, ఇళ్ళ పన్నుమీద, తదితరులు, ఉద్యోగాలగ్యారంటీ 6 మాసాల లోపువారికి రాష్ట్ర ప్రభుత్వ వగైరాలపై శ్రీయుతులు సుందర్లా సూర్యనారాయణ, సత్తిరాజు రామచంద్రరావు చి. బుచ్చరాజు, ఆంజనేయులవర్మ లింగరాజు సీతారామశాస్త్రి, ఎ. వి. నాగేశ్వరరావు మాట్లాడారు

ప్రభుత్వం రాజకీయయోధుల సమస్యలపట్ల ఉదాసీన వైఖరిని అవలంబించటాన్ని మహాసభ తీవ్రంగా ఖండించింది ఈ మహాసభ తీర్మానాలను ఎప్పటికప్పుడు తీసుకుపోయేందుకు శ్రీ పైడిశెట్టి సత్యనారాయణకు అధికార మిచ్చారు.

కాకినాడ రేవునుండి రు.37 కోట్ల పుగాకు ఎగుమతి

కాకినాడ, ఫిబ్రవరి 9

ఎగుమతి వాణిజ్యంలో కాకినాడరేవు పురోగతి సాధిస్తున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ రేవునుండి బ్రిటన్, హాలండ్, ఇటలీ, ఇరాన్, బంగ్లాదేశ్, పోలెండ్, ఇతర యూరప్ దేశాలకు రు. 37 కోట్ల విలువగల పొగాకు ఎగుమతి అయింది సంవత్సరానికి 10 లక్షల దస్సుల పరుపులను ఎగుమతి చేయడానికి వీలుగా పోర్టును అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించారు. 300 మీటర్ల పొడవుగల వార్ఫ్‌వార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రు 40 లక్షలు మంజూరుచేసింది. మాతన రైల్వే మార్గం నిర్మాణానికి రు. 20 లక్షలు మంజూరు చేసింది

రేవు చార్జీలుకూడా చాలా తక్కువగా వున్నందున విదేశస్తులను ఈ రేవు బాగా ఆకర్షిస్తున్నది. ఉదాహరణగా ఈ రేవునుండి ఎగుమతిచేసే పొగాకు ప్రతి కేసుకు రు. 20 లు పొదుపు అవుతుంది.

ఈ రేవునుండి ఈ సంవత్సరం రు. 70 కోట్ల విలువగల 6 లక్షల దస్సుల పరుపులు ఎగుమతులు అయ్యాయి.

కాకినాడవద్దనాగార్జున ఎరువులకర్మాగారం ఏర్పాటు చేస్తున్నందున, రు. 7.4 కోట్లతో చేపట్టిన "పోర్టు అభివృద్ధిప్రాజెక్టు" 1980 నాటికి పూర్తి కావచ్చునని అంచనా.

రేడియో

ఆదివారం - ఫిబ్రవరి 13
శక 1898 మాఘ 24

హైదరాబాద్-ఎ

ప్రసారము I

6.00వందేమాతరం, 6.10భక్తిరంజని: 7.00 వార్తలు: 7.15 జానపద గేయాలు; 7.45 చిత్రసీమ: 8.30 జయలక్ష్మీసంతానం గానం: 9.45 ఈ మాసపు పాట: 9.50 చిత్రసీమ: 10 00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

12 05 చేక్ మస్తాన్ సాహెబ్-క్లారినెట్: 1.10 చిత్రసీమ: 3.00 దీప్తి తెరుగాడుతున్నాయి. నాటకం - రచన : సమర్పణ : కె. చిరంజీవి, 4.00 ప్రసారసమాప్తి.

ప్రసారము III

5.15 చేక్ మస్తాన్ సాహెబ్ క్లారినెట్: 6.25 విజయ రేఖ - సీరియల్ నాటిక: సమర్పణ: హైదరాదాదులకు మా అభ్యర్థి, 8.00 మీరు కోరిన పాటలు: 9.00 కథా కాలక్షేపం 10.30 ప్రసారి సమాప్తి

విజయవాడ

ప్రసారము I

6.55 వందేమాతరం, 6.10 భక్తిరంజని: 6.55 కాంతి కిరణాలు: 7 15 జానపద గేయాలు: 7.30 చెణుకులు: 9.10 తాడేపల్లిగూడెం మహాత్మా గాంధీ మునిసిపల్ హాలులో ఆహూతుల సమక్షంలో జరిగిన సంగీత సభ: 10.10 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 చిత్రతరంగిణి: 1.00 చిత్రతరంగిణి: 3.00 దీప్తి తెరుగాడుతున్నాయి - నాటకం: 4.00 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.15 యువవాణి: 5.45 హిందీ పాటలు: 6 05 పొన్నూరు - పొగడ: 6.30 యువవాణి పాడి పంటలు సంక్షిప్త శబ్ద చిత్రం: 8.15 ఎటుకల దోసు - నాటిక : రచన: సంధూరి సుబ్బారావు. 9 15 అమరవాణి : 9.30 మల్లాది శ్రీరామమూర్తి చే కథాకాలక్షేపం: 10.30 ప్రసార సమాప్తి.

ఎరువు వేయగానే ఏపుగా పైరును మార్చి తక్కువ దిగుబడినిచ్చే ఎరువులకంటే

పైరుకు అన్ని దశలలోను సక్రమ పోషణ నిచ్చి, అధిక దిగుబడులనిచ్చే సుఫల 20:20/ 15:15:15 వాడుట లాభదాయకము.

సహకార సంస్థలు మార్కెటింగ్ ఫెడరేషన్, అగ్రో ఇండస్ట్రీస్ మరియు ఎఫ్.సి.ఐ. వారి డీలర్లవద్ద దొరుకును.

మార్కెటింగ్ విభాగము

ది ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.
(కేంద్రప్రభుత్వయాజమాన్య సంస్థ) ఆంధ్రప్రదేశ్ రీజనల్ ఆఫీస
5-10-173 పతేపురా రోడ్, హైదరాబాద్-500 004

సుఫల

Kiron



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్, అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ : సి. రామనాథ్, ముద్రణ విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ 520004. R. No. 113/57